జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 05 మార్చి 2026 | సంపుటి: 18 | సంచిక: 359 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్ర మాసము , ఫల్గుణం, తిథిద్వితీయ - 17:06:29 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 08:18:22 వరకు కరణంగర - 17:06:29 వరకు, వణిజ - 29:26:59 వరకు పక్షంకృష్ణ యోగంశూల - 07:44:45 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com


## భారత్‌కు ఫిన్‌లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్

**విమానాశ్రయంలో స్టబ్‌కు ఘనంగా స్వాగతం**

న్యూఢిల్లీ,మార్చి 4(ప్రజాజ్యోతి): ఫిన్‌లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ భారత్ విచ్చేశారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం ఆయన ఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు

మిగతా1 2లో..

## రాజ్యసభకు నితీశ్ కుమార్?

**బీహార్ రాజకీయాల్లోకి తనయుడి రాక**

పాట్నా,మార్చి 4(ప్రజాజ్యోతి): బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయని తెలుస్తోంది. తాజా ప్రచారం

మిగతా 2లో..

# హోంమంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ భేటీ

**ఇటీవల నక్సల్స్ లొంగుబాటు, తదితర విషయాల ప్రస్తావన**

**సీఎంను, డిజిపి బృందాన్ని అభినందించిన అమిత్ షా**



న్యూఢిల్లీ,మార్చి 4(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందు కోసం అమిత్ షా నివాసానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు. ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహరెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్, డిజిపిలు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు వివరించినట్లు తెలుస్తోంది.

మిగతా 12లో..

## కమిషన్ వేసే అధికారం ప్రభుత్వానికి ఉంది

- కమిషన్ ఏర్పాటులో ఎలాంటి దురుద్దేశాలు లేవు
- ప్రజాప్రయోజనాల్లో భాగంగానే నియామకం
- విధివిధానాల ప్రకారం నోటీసులు జారీ
- కాళేశ్వరంపై హైకోర్టులో ప్రభుత్వం వాదనలు
- విచారణను నేటికి వాయిదా వేసిన ధర్మాసనం



హైదరాబాద్,మార్చి 4(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన బ్యారేజీల నిర్మాణంతోపాటు మేడిగడ్డ కూలిపోవడానికి సంబంధించి బాధ్యులను గుర్తించడానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటులో ఎలాంటి దురుద్దేశాలుగానీ ముందస్తు ప్రణాళికలుగానీ ఏమీ లేవని ప్రభుత్వం హైకోర్టుకు స్పష్టం చేసింది. కమిషన్ అఫ్ ఎంక్వరీస్ చట్టం ప్రకారం కమిషన్ వేసే అధికారం ప్రభుత్వానికి ఉందని ఈ అధికారం కింద జీవో నంబర్ 6ను జారీ చేసినట్లు పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో జరిగిన అవకతవకలపై విచారణ నిమిత్తం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ కేసీఆర్, హరీశ్ రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్, మాజీ ఐఏఎస్

మిగతా 12లో..



# ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు

- **జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి**
- సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు
- త్వరలోనే స్వయంగా డ్యామ్‌ను సందర్శిస్తా
- పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు,రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా
- ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు
- ప్రాజెక్టులపై మంత్రులు, అధికారులతో సచివాలయంలో సమీక్ష



హైదరాబాద్,మార్చి 4(ప్రజాజ్యోతి): సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సితక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఆయన నీటిపారుదలశాఖ ఇంజినీర్లతో

మిగతా 12లో..

# యుద్ధం తీవ్రతరం

- ఇజ్రాయిల్ దాడులకు ధీటుగా ఇరాన్ బాంబులు
- ఐదోరోజూ ఇరాన్, కూటమి మధ్య పరస్పర దాడులు
- టెహ్రాన్ ప్రార్థనా మందిరంలో ఖమేనీ భౌతిక కాయం
- మూడ్రోజుల పాటు ప్రజల సందర్శనకు అనుమతి
- ఇరాన్ రహస్య భూగర్భ అణు ప్రాజెక్ట్ ధ్వంసం
- దాడి చేసినట్లు ఇజ్రాయిల్ రక్షణ దళం ప్రకటన
- శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై జలాంతర్గామి దాడి
- దాడిలో 101 మంది గల్లంతయినట్లు సమాచారం
- టెహ్రాన్‌పై ఇజ్రాయిల్ భీకర వైమానిక దాడులు
- ఇరాన్ యాక్-130 యుద్ధ విమానం కూల్చివేత

టెహ్రాన్,మార్చి 4(ప్రజాజ్యోతి): ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త కూటమి మధ్య యుద్ధం ఐదోరోజైన బుధవారంనాడు మరింత తీవ్రమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇరాన్ క్షిపణి లాంచర్లు, ఆయుధ ఫ్యాక్టరీలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ దాడులు జరుపుతోంది. ఇరాన్‌లోని ఉర్మియా, కెర్మాన్‌షా నగరాలకు కూడా దాడులను విస్తరించింది. తూర్పు టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌తో సహా గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై డజన్ల కొద్దీ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాక్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్ క్షిపణులు సౌదీలోని ఎంబసీని, దుబాయ్‌లోని యూఎస్ కాన్సులేట్‌ను ఢీకొట్టాయి. ఖతార్‌లోని అల్ ఉదేద్ ఎయిర్‌బేస్‌పై కూడా ఇరాన్ క్షిపణి దాడి జరిగింది. కెర్మాన్ సిటీ శివార్లలో ఇజ్రాయెల్‌కు చెందిన హెర్మేస్ డ్రోన్‌ను కూల్చేసినట్టు కెర్మాన్ ప్రావిన్స్‌లోని ఐఆర్‌జీసీ ప్రాంతీయ విభాగం తెలిపింది.

మిగతా 2లో..





## యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

- త్వరలోనే వివరాలు బయటపెడతాం
- జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కనపెట్టారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,మార్చి 4(ప్రజాజ్యోతి): యంగ్ ఇండియా స్కూల్స్‌లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. త్వరలో అన్ని బయట పెడుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ప్రభుత్వ పనితీరుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కూల్స్‌లో ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారో అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదని.. మేము ప్రతిపక్షంగా సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఖమ్మంకు కేటీఆర్ వెళ్లారు.. ద

మిగతా 2లో..




# సంపాదకీయం

## ఈ యుద్ధంతో ఆర్థిక సంక్షోభం తప్పదా?

వరుస యుద్ధాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్తను అతలాకుతలం చేస్తున్నాయి. భారత్ లాంటి పేదదేశం మరింత కుంగిపోయేలా చేస్తోంది. కరోనాతో మొదలైన దాడి ఇప్పుడు గల్ఫ్ యుద్ధంతో తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికాల దాడితో చమురుత సంక్షోభంతో దారుణ పరిస్థితి మొదలు కానుంది. ఇది తరవాత క్రమంగా నిత్యాసవరాలు, కూరగాయలు, మందులపై పడనుంది. అన్నింటికీ మూలం చమురు కనుక ఈ యుద్ధంతో చమురు సంక్షోభం తప్పేలా లేదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ యుద్ధంతో చమురు ధరలు కొండెక్కి.. వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం భారీగా పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన కలుగుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం తోణమే ప్రారంభమవుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ సెగ సామాన్యులకు కూడా త్వరగానే తగలబోతోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం ద్వారా సరుకు రవాణా ఆగిపోవడం ఖాయం అయ్యింది. ఏతావాతా అది మన జేబులు చల్లుపెట్టడం, ధరలపై ప్రభావం చూపడం తద్వారా మన వంటింటికి కూడా తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందనడంలో సందేహం లేదు. మనకు అవసరమైన సోయా, సన్ ఫ్లవర్ వంటి వంట నూనెలు, పప్పు దినుసులను ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయా ఆయిల్, ఉక్రెయిన్, రష్యాల నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతవుతున్నాయి .వంట నూనెలను తీసుకొచ్చే నౌకలు సూయజ్ కెనాల్, హోర్ముజ్ జలసంధి మీదగా రావాలి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసి వేసింది. దీంతో వీటిని తీసుకొచ్చే నౌకలు మరింత దూరం ప్రయాణించి మన రేవులకు చేరాలి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి ధరల పెరుగుదల మీద తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే ముడిచమురు దిగుమతుల ప్రభావం వల్ల వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశం ప్రతి ఏటా 5-6 మిలియన్ టన్నుల మేర కందిపప్పు, పెసరపప్పు వంటి పప్పు ధాన్యాలను మయన్మార్, కెనడా, ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకుంటోంది. నిజానికి మనదేశంలో పప్పు దినుసులు విపరీతంగా పండుతున్నా ఎందుకనో దిగుమతులు చేస్తున్నాం. వీటిని దేశీయంగా పండిస్తున్నా ధరలు రావడం లేదు. రైతులను ప్రోత్సహించడం లేదు. కందులు, సోయా అమ్ముకోలేక ఏటా రైతులు నానా యాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ సందర్భంగా అయినా దేశీయ పంటలను ప్రోత్సహిస్తే మంచిది. పప్పులు, నూనె ధాన్యాలకు మన నేలలు అనుకూలం. ఇకపోతే ఇరాన్ ఆంక్షలతో హోర్ముజ్ జలసంధి స్థంభించిన కారణంగా వీటిని తీసుకొచ్చే నౌకలు కూడా మరో మార్గంలో ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా ఖర్చులు, బీమా ఖర్చులు భారీగా పెరిగి వాటి ప్రభావం రిటైల్ కొనుగోలుదారులపై పడుతుంది. అలాగే మనం వాడే జీడిపప్పు, పిస్తా, ఎండు ద్రాక్ష, ఆప్రికాట్ వంటి డ్రైఫ్రూట్స్, నట్స్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదముంది. వీటిని ఎక్కువగా ఇరాన్, అఫ్గానిస్థాన్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ఇరాన్ యుద్ధంలో తలమునకలై ఉంది. మరోవైపు అఫ్గనిస్థాన్ కూడా పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఈ నేపథ్యంలో వీటి దిగుమతులు కూడా ప్రభావితమవుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు తొలగితే కొంత ఊపిరిపీల్చుకోగలుగుతారు. నిజానికి దేశంలో పంటలు పండుతున్నా దిగుమతులు విపరీతంగా చేసుకుం టున్నాం. దిగుమతులపై ఆంక్షలు విధిస్తే దేశీయంగా మన ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకోవచ్చు. రైతులను ఈ దిశగా ప్రోత్సహించే చర్యలు కరువయ్యాయి. దిగుమతుల దాడుల కారణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పేదరికం పట్టి పీడిస్తోంది. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారనే అభిప్రాయం ఉంది. పాలకుల దృష్టి లోప కారణంగా మనదేశంలో పేదలు ఎదగడం లేదు. నిత్యావసరాలు వారికి అందడం లేదు. ఔషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం అందకుండా పోతోంది. వీటి గురించి పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని అన్న రకాల వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. డబ్బున్న పాలకులు ఉండడం వల్ల వారికి పేదరికం అర్థం కావడం లేదు. పేదరికం సామాజిక రుగ్మతగా గుర్తించడం లేదు. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో ఆయా సందర్భాల్లో జరుగుతున్న అనేకానేక ఆత్మహత్యలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగయ్యింది. మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలుగా కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ఈ దశలో మనం సంస్కరణలకు దిగాలి. ఆహారా ధాన్యాల దిగుమతులను తగ్గించుకోవాలి. దేశీయంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. దేశీయ వస్తువులను వాడాలనడం కాదు..దేశీయ ఆహారాలనే వాడలనే నినాదం రావాలి. ఈ యుద్ధంతో అయినా పాలకుల ఆలోచనా తీరు మారాలి. లేకుంటే సంక్షోభంలో కూరుకుపోవడం ఖాయం.

అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. కారణం అవి సరిగా లేకపోవడం లేదా, అమలులో లోపాలు ఉ ండడమే కారణంగా చూడాలి. ప్రపంచ యుద్ధాలతో మనం మారాలి. స్వయం సమృద్ధి దిశగా నడవాలి. సంక్షోభాలను ఎదుర్కొనేలా నిలబడగాలి. అప్పుడే దేశం ఆర్థికంగా నిలబడుతుంది.

# యుద్ధం తీవ్రతరం

మొదటిపేజీ తరువాయి..

గత 24 గంటల్లో మూడు హెర్మేస్ డ్రోన్‌లను కూల్చేసినట్టు ప్రకటించింది. మధ్యప్రాచ్యంలోని ఇరాక్ 'ఎర్బిల్ బేస్', కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్‌బేస్, అరిఫ్‌జాన్ ఎయిర్ బేస్ సహా అమెరికా సైనిక స్థావరాలపై ఇంతవరకూ 230 డ్రోన్లు పేల్చినట్టు తెలిపింది. ఇజ్రాయెల్ గత శనివారంనాడు టెహ్రాన్‌పై దాడులు ప్రారంభించినప్పటి ఇంతవరకూ ఇరాన్‌లో 800 మంది వరకూ ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా, ఐదు రోజుల్లో ఇరాన్‌లోని 1,700 లక్ష్యాలపై దాడులు చేసినట్టు యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. వీటిలో నావికాదళ నౌకలు, సబ్‌మెరీన్లు, యాంటీ షిప్ క్షిపణి వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు కూడా ఉన్నాయని వెల్లడించింది. కాగా, ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అల్ ఖమేనీకి ప్రజలు బుధవారం రాత్రి నుంచి మూడు రోజులు పనిచేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. 2025లో అమెరికా దాడుల తర్వాత ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని ఇక్కడికి మళ్లించినట్లు పేర్కొన్నారు. గతేడాది జూన్‌లో తాము ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో 12 రోజుల పాటు దాడులు చేసిన విషయాన్ని డెఫ్రిన్ ప్రస్తావించారు. ఆ సమయంలో వాడిన మందుగుండు సామగ్రి కంటే ఎక్కువ పేలుడు పదార్థాలను ఈ నాలుగు రోజుల్లో ఇరాన్‌పై ప్రయోగించినట్లు తెలిపారు. గతంలో తాము ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేసినప్పటికీ ఆ దేశం అణు కార్యకలాపాలను ఆపకుండా.. అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వాటిని టెహ్రాన్ శివార్లలోని రహస్య భూగర్భ స్థావరంలో భద్రపరిచిందని తమకు కచ్చితమైన సమాచారం రావడంతో ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్



నివాళులు అర్పించనున్నాయి. పేటికలో ఉ ంచిన ఆయన మృతదేహాన్ని టెహ్రాన్‌లోని ప్రార్థనా మందిరంలో ఉంచనున్నారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రతరం చేసింది. ఈ క్రమంలోనే ఇరాన్ రహస్య భూగర్భ అణుప్రాజెక్టును తమ దళాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రకటించింది. టెహ్రాన్ సరిహద్దుల్లోని మింజాదెహైలో రహస్యంగా ఏర్పాటుచేసిన న్యూక్లియర్ కేంద్రం కాంపౌండ్‌పై దాడి చేసినట్లు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డెఫ్రిన్ తెలిపారు. ఈ కేంద్రంలో శాస్త్రవేత్తలు రహస్యంగా వైమానిక దాడుల్లో ఇరాన్‌కు చెందిన 300 క్షిపణి లాంచర్‌లను తాకాయని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఆ దేశంలోని బాలిస్టిక్ క్షిపణి శ్రేణులు, వైమానిక రక్షణ వ్యవస్థలపై తమ వైమానిక దళాలు దాడులు కొనసాగిస్తున్నాయన్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన తాజా దాడులకు సంబంధించిన దృశ్యాలను ఐడీఎఫ్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇజ్రాయెల్-అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది. ఈ దాడిలో 101 మంది గల్లంతయ్యారు. మరో 78 మంది గాయపడినట్టు శ్రీలంక నేవీ, రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు బుధవారంనాడు తెలిపాయి. వీరిలో 32 మంది పరిస్థితి తీవ్రంగా ఉందని పేర్కొన్నాయి. కాగా, 180 మందితో ఉన్న ఐఆర్ఐఎస్ దేనా నౌక మునిగిపోతున్నట్టు తమకు సమాచారం రావడంతో వెంటనే సహాయక సిబ్బందిని రంగంలోకి దించినట్టు విదేశాంగ మంత్రి విజిత హెరాథ్ తెలిపారు. నౌక వేగంగా మునిగిపోతున్న సమయంలో 32 మందిని సిబ్బంది రక్షించారు. గాలె నగర సమీపంలో దక్షిణ తీరానికి కొద్ది దూరంలో ఈ దాడి జరిగింది. క్షతగాత్రులను గాలేలోని స్థానిక ఆసుపత్రికి తరలించారు. సబ్‌మెరైన్‌తో దాడి జరిపిందెవరనేది వెంటనే వెల్లడి కాలేదు. ఐఆర్ఐఎస్ దేనా నౌక విశాఖపట్నంలో జరిగిన నావికా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై వైమానికి దాడులతో ఇజ్రాయెల్ బుధవారం నాడు భీకరంగా విరుచుకుపడింది. ఇరాన్‌కు చెందిన యాక్-130 యుద్ధ విమానాన్ని టెహ్రాన్ గగనతలంలో ఇజ్రాయెల్ అడ్వాన్స్‌డ్ ఎఫ్-35 యుద్ధవిమానం కూల్చేసింది. ఎఫ్-35 ఫైటర్ జెట్ ఒక మానవ సహిత శత్రు విమానాన్ని గగనతలంలో కూల్చివేయడం ఇదే తొలిసారని ఇజ్రాయెల్ రక్షణ దళం తెలిపింది. ఇజ్రాయెల్ ఎఫ్-35 స్పెషల్ వెర్షన్ యుద్ధ విమానాన్ని అమెరికా డిఫెన్స్ కంపెనీ లాక్‌హీడ్ మార్టిన్ నిర్మించింది. ప్రపంచంలోని అత్యంత అడ్వాన్స్‌డ్ యుద్ధవిమానాల్లో ఇది ఒకటిగా చెబుతారు. రాడార్‌లు కనిపెట్టడానికి వీలులేని విధంగా ప్రత్యేక ఫీచర్స్‌తో దీన్ని రూపొందించారు. ప్రత్యేకమైన ఆకారంలో, ఇంటర్నల్ వెపన్స్ స్టోరేజీ, సెన్సార్లు, ఫ్యూయెల్ సిస్టమ్ కలిగి ఉంటుంది. కాగా, యాక్-130ను రెండు సీట్లతో ట్రైనింగ్, లైట్ కంబాట్ జెట్‌గా రష్యా రూపొందించింది. ప్రధానంగా దీనిని పైలట్ల శిక్షణకు ఉపయోగిస్తారు. పోరాటాల సమయలో ఆయుధాలు తీసుకువెళ్లేందుకు కూడా దీనిని ఉపయోగిస్తుంటారు. ఇజ్రాయెల్ బుధవారం తెల్లవారుజాము నుంచే టెహ్రాన్‌పై పెద్దఎత్తున విరుచుకుపడింది. రాజధాని నగరం చుట్టూ భారీ పేళ్లులు వినిపించినట్టు ఇరాన్ టెలివిజన్ రిపోర్ట్ చేసింది. ఇరాన్ నుంచి వచ్చే క్షిపణులను అడ్డుకునేందుకు ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేసినట్టు ఇజ్రాయెల్ తెలిపింది. జెరూసలేం సమీపంలో కూడా పేలుళ్లు వినిపించాయి.

## ఇరాన్ యుద్ధ సంక్షోభం..

### భారీగా పతనమైన రూపాయి విలువ

న్యూఢిల్లీ,మార్చి4(ప్రజాజ్యోతి): ఇరాన్ సంక్షోభం నేపథ్యంలో రూపాయి విలువ భారీగా పతనమైంది. ముడి చమురు ధరలు పెరగడంతో బుధవారం అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 67 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 92.16కు చేరింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో భారీ అమ్మకాలు, విదేశీ ఇన్వెస్టర్లు నిధులను ఉపసంహరించుకోవడమే భారత కరెన్సీ పతనానికి కారణమని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. రూపాయి విలువ పతనం వల్ల విదేశీ నిధులు తరలిపోయి కంపెనీల లాభాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో బంగారం, వెండితో పాటు డాలర్ ప్రాబల్యంతో స్టాక్ మార్కెట్లు కూడా భారీ స్థాయిలో పతనమయ్యాయి. మూడు రోజులుగా వరుస నష్టాలతో డీలాపడిన భారతీయ స్టాక్ మార్కెట్లు.. నాలుగో రోజూ తీవ్ర నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయంగా ముదురుతున్న యుద్ధ మేఘాలు దేశీయ స్టాక్ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. ఇవాళ ట్రేడింగ్‌లో దలాల్ స్ట్రీట్ చరిత్రలో నిలిచిపోయే భారీ పతనాన్ని చవిచూసింది. ఓ దశలో 1,700 పాయింట్ల మేర క్షీణించిన సెన్సెక్స్.. చివరకు కాస్త కోలుకుని 1122 పాయింట్ల నష్టంతో గ్టటెక్కింది. ఉదయం 78525 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్(క్రితం రోజు ముగింపు 80,238) ఇంట్రాడేలో 78,443 కనిష్ఠ స్థాయికి చేరింది. చివరకు 79,116 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా ఓ దశలో 500 పాయింట్ల పతనాన్ని చవిచూసి.. చివరకు 385 పాయింట్ల నష్టంతో 24,480 వద్ద ముగిసింది. దీంతో ఇన్వెస్టర్ల లక్షల కోట్ల సంపద ఆవిరైంది. కొద్ది రోజుల కిందటే 91 రూపాయల మార్క్‌ను దాటిన రూపాయి విలువ.. అనతి కాలంలోనే 92ను కూడా దాటడం ఆందోళనకర అంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే అంతర్జాతీయ లావాదేవీలన్నీ డాలర్ మీదే ఆధారపడి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో రూపాయి విలువ 90ని దాటడంతో దేశ ఆర్థిక వ్యవస్థను మరింత ఒత్తిడిలోకి నెట్టే అవకాశముంది. గతంలో ఎప్పుడూ ఇంత భారీ స్థాయిలో రూపాయి విలువ పతనమవ్వలేదు.

## ఇరాన్ నేతగాఖమేనీ కుమారుడు ముజ్తబా?

టెహ్రాన్,మార్చి4(ప్రజాజ్యోతి): అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీఖమేనీ మరణించడంతో ఇరాన్ తదుపరి నాయకత్వంపై సందిగ్ధం నెలకొంది. ఎవరు పగ్గాలు అందుకుంటారన్న చర్చలో ఖమేనీ కుమారుడే ముందువరసలో ఉన్నట్లు సమాచరం. ఇప్పుడా పాలనా పగ్గాలను ఖమేనీ కుమారుడు ముజ్తబా హాళస్సేనీ ఖమేనీకి అప్పగించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ లేని ముజ్తబా.. త్వరలోనే సుప్రీంలీడర్ గా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఆయతుల్లా అలీ ఖమేనీ రెండో కుమారుడే ముజ్తబా. 1969లో ఇరాన్‌లోని మషాద్‌లో జన్మించారు. ముజ్తబా పదేళ్ల వయసులోనే ఇరాన్ రాజు మహమ్మద్ రెజా పహ్లావీకి వ్యతిరేకంగా 1979లో ఇస్లామిక్ విప్లవం జరిగింది. ఆ సమయంలో ఖమేనీ కుటుంబం రాజకీయంగా ఎదిగింది. ఆ తర్వాత వీరి కుటుంబం టెహ్రాన్‌లో స్థిరపడింది. కోమ్‌లోని సెమినరీస్‌లో మత విద్యను అభ్యసించిన ముజ్తబా ÷-లకెరికల్ ర్యాంక్‌కు చేరుకున్నారు. కానీ, అత్యున్నత ర్యాంక్ అయిన ఆయతుల్లాను అందుకోలేకపోయారు. అయినా సుప్రీంలీడర్ కార్యాలయంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా మారారు. 1980ల్లో జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధంలో ముజ్తబా పాల్గొన్నాడు. ఆ అనుభవమే ఇరాన్ సైన్యానికి ఆయనను దగ్గర చేసింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)తో ఆయనకు బలమైన సంబంధాలు ఉన్నాయి. ముజ్తబాకు సుప్రీం పదవి దక్కడానికి ఇదీ ఓ కారణమై ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. సాధారణంగా సుప్రీంలీడర్ నియామకాన్ని చేపట్టేందుకు 88 మంది షియా మత పెద్దలతో కూడిన కమిటీ (అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్) ఉంటుంది. ఇందులో సభ్యులను ప్రత్యక్ష ప్రజా ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని ఈ కమిటీ భావిస్తుంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం ముజ్తబా నియామకానికి ఈ కమిటీలోని కొందరు సుముఖంగా లేరని, కానీ ఐఆర్‌జీసీ ఒత్తిడితోనే ఆయనకు పగ్గాలు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ముజ్తబా ఇప్పటివరకు ఇరాన్‌లో అధికారిక పదవులేవీ చేపట్టలేదు. బహిరంగ ప్రసంగాల్లోనూ అరుదుగా కన్పించేవారు. అయినా రాజకీయ నియామకాలు, పాలనాపరమైన నిర్ణయాల్లో తెర వెనుక కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ముజ్తబా ఖమేనీపై 2019లో అమెరికా ఆంక్షలు విధించింది. అయినా ఆయన ప్రపంచవ్యాప్తంగా సంపన్న సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేయడమే గాక.. పశ్చిమ మార్కెట్లలో బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు గతంలో పలు కథనాలు వెలువడ్డాయి. ముజ్తబా నికర సంపద ఎంతనే దానిపై స్పష్టత లేదు.

## యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

మొదటిపేజీ తరువాయి..

ఇప్పుడు స్థలాలు ఇస్తాం.. ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్లాను.. అది ఆపుతున్నాం అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వెళ్లాం. వెంటనే ముఖ్యమంత్రి కూడా వెళ్లారు. హెల్త్ సిటీకి వెళ్లాం ప్రతి దానికి మేము వెళ్లాక స్పందిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారని.. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉ ండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మేనల్లుడి మనుషులు నియో పోలీస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుండగా ఫిక్స్‌డ్ క్రషింగ్ ప్లాంట్ నియోపోలీస్‌లో పెట్టారు. ల్యాండ్ లీజుకు ఇస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలి. లెటర్‌లో పది ఎకరాలు ఇస్తే 15 ఎకరాల్లో మైనింగ్ జరుగుతోందని.. 15 లక్షల క్యూబిక్ మీటర్ల బండకు ఫీజు ఎగ్గొట్టారని ఆరోపించారు.

## భారత్‌కు ఫిన్‌లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఆధ్వర్యంలోని బృందం ఘన స్వాగతం పలికింది. గార్డ్ ఆఫ్ ఆనర్ లభించింది. స్టబ్‌తోపాటు ఫిన్‌లాండ్‌కు చెందిన పలువురు కీలక నేతలు, అధికారులు కూడా ఇండియా చేరుకున్నారు. స్టబ్ తన పర్యటన సందర్భంగా ఇండియాతో కీలక ఒప్పందాలు చేసుకుంటారు. ఈ మేరకు అనేక అంశాలపై చర్చలు జరపనున్నారు. ముఖ్యంగా ద్వైపాక్షిక సంబంధాలు, వ్యాపారం, వాణిజ్యం, సాంకేతిక రంగంలో సహకారం వంటి అంశాల్లో ఒప్పందాలు జరుగుతాయి. స్టబ్స్.. ఈ చర్చల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీతో చర్చలు



జరుపుతారు. అలాగే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో కూడా సమావేశమవుతారు. స్టబ్స్ ఇండియాలో పర్యటిస్తున్న సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. స్టబ్స్‌కు స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. స్టబ్స్ పర్యటన ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి ఉపయోగపడుతుందని, గురువారం ఆయనను కలుసుకునేందుకు ఉ త్సాహంగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. భారత పర్యటనపై స్టబ్ కూడా ప్రత్యేకంగా స్పందించారు. భారత పర్యటనపై హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములను కలుసుకోబోతున్నట్లు వెల్లడించారు. గురువారం సాయంత్రం మీడియాతో మోదీ, స్టబ్ మాట్లాడుతారు. ఫిన్‌లాండ్ ప్రధాని పె÷-టటెరి ఒర్పో ఇటీవలే ఇండియాలో పర్యటించారు. న్యూఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఇక.. ఇండియా, ఫిన్‌లాండ్ మధ్య చాలాకాలంగా స్నేహపూర్వక సంబంధాలున్నాయని భారత విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు.

## రాజ్యసభకు నితీశ్ కుమార్?

మొదటిపేజీ తరువాయి..

చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువుదీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగుతున్నారు. ఒప్పందంలో భాగంగా ఆయనకు సీఎం పదవి దక్కింది. కానీ, కూటమిలోని బీజేపీకి ఎక్కువ అసెంబ్లీ స్థానాలున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీయేకు 202 సీట్లున్నాయి. అందులో అత్యధికంగా బీజేపీకి 89, ఆ తర్వాత జేడీయూకు 85, కూటమిలోని మిగతా పార్టీలకు 28 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ తప్పుకొంటారనే ప్రచారం జరుగుతోంది. ఆయనను రాజ్యసభకు పంపాలని జేడీయూ, బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం దీనికి కావాల్సిన ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. జేడీయూ కూడా దీనిపై అంగీకారం తెలిపింది. రాజ్యసభకు నితీష్ నామినేషన్ వేసేందుకు తగిన పత్రాలు కూడా సిద్ధమయ్యాయి. ఆయన సంతకం పెడితే చాలు.. నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధమైంది. బిహార్ నుంచి జేడీయూ తరపున రెండు రాజ్యసభ స్థానాలకు అవకాశం ఉంది. అందులో రామనాథ్ ఠాకూర్‌ను ఒక అభ్యర్థిగా ఖరారు చేశారు. రెండో అభ్యర్థి విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ రెండో స్థానంలోనే నితీష్ రాజ్యసభకు వెళ్లే అవకాశం ఉంది. నితీష్ దీనికి పూర్తిగా అంగీకరిస్తే గురువారం నాడే నామినేషన్ దాఖలు చేస్తారు. ఇదే జరిగితే నితీష్ బిహార్‌లో చేపట్టబోయే మలిదశ 'సమృద్ధి యాత్ర' వాయిదా పడొచ్చు. ఈ యాత్ర ఈ నెల 8న ప్రారంభం కావాలి. నితీష్ రాజ్యసభకు వెళ్తే సీఎం పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది.

దేవాదాయ - ధర్మాదాయ శాఖ
శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానము
మట్టపల్లి మహా క్షేత్రం, మఠంపల్లి మం॥ సూర్యాపేట జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
లేఖ నెం. 5/యస్.యల్.యన్.యస్.డి/2026 తేది 03-03-2026
శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానము మట్టపల్లి మహాక్షేత్రము, మఠంపల్లి మండలము, సూర్యాపేట జిల్లాకు అవసరమగు కిరాణా సామాగ్రి, పూజా సామాగ్రి మొదలగు అన్ని నిత్యావసర వస్తువులు ఒక సంవత్సరమునకు సరఫరా చేయుట కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు
చెన్నూరు మట్టపల్లిరావు, అనువంశిక ధర్మకర్త, 9490626253
బి.జ్యోతి, కార్యనిర్వహణాధికారి, 7981570939
R.O.No.16318-PP/CL/ADVT/1/2025-26, Date:04.03.2026

# పెన్ కాప్‌ను చాకచక్యంతో తొలగించిన వైద్యుడు





**మంచిర్యాలరూరల్ మార్చి 04 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్‌కు చెందిన 16 ఏళ్ల బాలుడు నిఖిల్ పాఠశాలలో అనుకోకుండా పెన్ క్యాప్‌ను మింగిన ఘటన కలకలం రేపింది. పెన్ క్యాప్ గొంతులో ఇరుక్కుపోవడంతో బాలుడు తీవ్ర అసౌకర్యానికి గురయ్యాడు. పరిస్థితి విషమించడంతో అతని తల్లిదండ్రులు వెంటనే మంచిర్యాలలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్‌కు తరలించారు. ఆసు పత్రిలో వైద్యులు బాలుడిని పరీక్షించి అత్యవసర చికిత్స ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా.నవీన్ ఆడెపు ఎండోస్కోపీ పద్ధతిలో గొంతులో ఇరుక్కున్న పెన్ క్యాప్‌ను అత్యంత చాకచక్యంగా బయటకు తీశారు. సమయానికి వైద్యసహాయం అందడంతో బాలుడు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకుని వైద్యుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డా.నవీన్ ఆడెపు మాట్లాడుతూ, చిన్నపిల్లలు పెన్ క్యాప్‌లు, నాణేలు, చిన్న బొమ్మల భాగాలు వంటి వస్తువులను నోటిలో పెట్టుకోవడం చాలా ప్రమాదకరమని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలపై అప్రమత్తంగా ఉండి ఇటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమయానికి సరైన వైద్య సేవలు అందితే ప్రాణా పాయ పరిస్థితులనూ ఎలా ఎదుర్కోవచ్చో ఈఘటన మరోసారి నిరూపించింది.

# మార్చి 6న మంచిర్యాలలో జాబ్ మేళా




**మంచిర్యాల, 4,మార్చి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారి రవికృష్ణ బుధవారం తెలిపారు. ఈ జాబ్ మేళా మార్చి 6, 2026 (శుక్రవారం) ఉదయం 10.30 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్, ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్, హైటెక్ సిటీ కాలనీ ఎదురుగా, మంచిర్యాలలో జరుగుతుందని ఆయన వివరించారు. ఈ మేళాలో జె.వి. ఆర్యన్ మోటార్స్ (రాయల్ ఎన్‌ఫీల్డ్ సర్వీస్ సెంటర్), మంచిర్యాల సంస్థ పాల్గొని మొత్తం 17 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనుంది. ఉద్యోగ ఖాళీల వివరాలు ప్రకారం, సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు-2, సర్వీస్ అడ్వైజర్స్-3, ఫ్లోర్ సూపర్వైజర్లు-2, ఫైనల్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్-1, టెక్నీషియన్లు-5, వాషింగ్ బాయ్స్-4 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ డిప్లొమా, బీటెక్, ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని, ఎంపికైన వారికి నెలకు 10 వేల నుంచి 16 వేల వరకు వేతనంతో పాటు ఇన్సెంటివ్‌లు కూడా ఉంటాయని వివరించారు. పురు షులు, మహిళలు ఇద్దరూ అర్హులేనని స్పష్టం చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటాతో పాటు అవసరమైన అర్హత సర్టిఫికెట్లతో జాబ్ మేళాకు హాజరుకావాలని జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారి రవికృష్ణ కోరారు.

**వివరాలకు :** 9866767783, 8333059029, 9110368501 మొబైల్ నంబర్ల ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు.

# చెన్నూరు హైస్కూల్ గ్రౌండ్‌లో భారీ అగ్నిప్రమాదం

- సకాలంలో మంటలు అదుపులోకి
- సహాయ సహకారాల్లో ముందున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ





**మంచిర్యాల, 4 మార్చి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా చెన్నూరు హైస్కూల్ గ్రౌండ్‌లో బుధవారం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో అమృత్ జల్ పథకానికి సంబంధించిన పైపులైన్‌లోని పలు పైపులు అగ్నికి ఆహుతి అయ్యాయి. మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక అధికారులు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు సత్వర చర్యలు చేపట్టారు. వారి సమయోచిత స్పందనతో పెద్ద ప్రమాదం తప్పినట్లు తెలిపారు. ఘటన విషయం తెలిసిన వెంటనే చెన్నూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. తన వంతు బాధ్యతగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ పరిస్థితిని పర్యవేక్షించారు. అదేవిధంగా సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బందికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ ప్రత్యేకంగా నిలిచారు. ఆయన సేవాభావాన్ని గుర్తించిన స్థానిక ప్రజలు, అక్కడ ఉన్నవారు "గ్రేట్ జాబ్ -- ప్రెసిడెంట్ సాబ్" అంటూ అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఈ అగ్నిప్రమాదంలో ఎంత మేరకు నష్టం వాటిల్లిందన్న అంశంపై దర్యాప్తు కొనసాగుతుండగా, ఘటనకు గల కారణాలపై కూడా ఆరా తీస్తున్నారు.

## సోమాజిగూడలో కిడ్నీ బాధితుడిని పరామర్శించిన అజ్మీరా శ్యామ్ నాయక్

- బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని భరోసా
- బావి నీటి నమూనాలు ల్యాబ్‌కు పంపిణీ
- గ్రామస్తులకు సురక్షిత త్రాగునీరు అందించేందుకు చర్యలు - స్థానిక నాయకులతో కలిసి తండాలో పరిస్థితుల పరిశీలన





**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 4 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం సోమాజిగూడకు చెందిన మాడావి రాము కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో, అజ్మీరా శ్యామ్ నాయక్ ఆయనను బుధవారం పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న ఆయన, అధైర్యపడవద్దని సూచిస్తూ కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మెరుగైన వైద్యం అందేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం తండాలో ప్రజలు త్రాగునీటి కోసం వినియోగిస్తున్న బావిని పరిశీలించారు. నీటి నాణ్యతపై అనుమానం వ్యక్తం కావడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి బావి నీటి నమూనాలను పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు. ల్యాబ్ నివేదిక వచ్చిన వెంటనే గ్రామస్తులకు సురక్షిత త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాడపా రవి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్‌కు బిఆర్ఎస్ మంచిర్యాల నాయకుల ఘన స్వాగతం






**మంచిర్యాల, 4 మార్చి (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ బనాయించిన అక్రమ కేసులో అరెస్టై నేడు ఆదిలాబాద్ జైలు నుంచి విడుదలైన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు జైలు వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ దండేపల్లి మండలం, లక్షెట్టిపేట మండలం, పట్టణ నాయకులు, అలాగే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. జైలు నుంచి విడుదలైన వెంటనే మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు , అలాగే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, ఇతర నాయకులు కలిసి బాల్క సుమన్ ను ఆత్మీయంగా అభినందించి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ బిఆర్ఎస్ నాయకులను వేధిస్తోందని ఆరోపించారు. ప్రజల పక్షాన పోరాడే నాయకులను ఇలాంటి కేసులతో భయపెట్టలేరని, బిఆర్ఎస్ పార్టీ మరింత బలంగా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉండి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు ప్రకటించారు.

# తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలి

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక**



**మంచిర్యాల, 4 మార్చి (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర సమరయోధులుగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని మంచిర్యాల జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51వ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలో బుధవారం జరిగిన సమావేశంలో జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ--- తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి ప్రతి నెల రూ.50 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సౌకర్యాల కోసం హెల్త్ కార్డు ఇవ్వాలని కోరారు.

తెలంగాణ ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సమావేశం డిమాండ్ చేసింది.

గత పది సంవత్సరాలుగా పరిపాలించిన టీఆర్ఎస్--బీఆర్ఎస్ ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయడంతోనే ఆ నియంతృత్వ ప్రభుత్వాన్ని ఓడించి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడంలో ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మరువకూడదని సూచించారు. 2023 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది. ఇటీవల రాష్ట్ర హైకోర్టు తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్ మరియు 250 గజాల ఇంటి స్థలం 8 వారాల్లోగా ఇవ్వాలని ఇచ్చిన తీర్పును సమావేశం స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేసింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ కోదండరామ్ నాయకత్వంలో ఏర్పడిన పొలిటికల్ జేఏసీ పిలుపునిచ్చిన ప్రతి ఉద్యమానికి స్పందించి లక్షలాది మంది ఉద్యమకారులు రైల్ రోకో, రాస్తా రోకో, సాగరహారం, మిలియన్ మార్చ్, జైల్ భరో వంటి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. అప్పటి ప్రభుత్వాలు ఉద్యమకారులపై కేసులు పెట్టి జైళ్లకు పంపడంతో వారు ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా నష్టపోయారని గుర్తు చేశారు. తొలి దశ, మలి దశ తెలంగాణ ఉద్యమకారులు, అలాగే తెలంగాణ అమరవీరుల కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా "తెలంగాణ అమరవీరులకు జోహార్లు", "తెలంగాణ ఉద్యమకారుల ఐక్యత వర్ధిల్లాలి", "ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు బూర్ల జ్ఞాని, కార్యదర్శి అడిచర్ల రాజేశం, కార్యవర్గ సభ్యులు చిప్ప రామస్వామి, ఎం. సత్యనారాయణ, వెంకటేష్, కొండా శంకర్, డి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు





**జన్నారం, మార్చ్ 4 (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జైల్ నుండి బుధవారం విడుదలై జన్నారం మండలం మీదుగా చెన్నూరు నియోజకవర్గానికి వెళ్తున్న క్రమంలో జన్నారం మండల కేంద్రానికి చేరుకున్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రం రాజారామ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సులవ జనార్దన్‌ల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులకు 14 వార్డులు మేము గెలిచాము,7 వార్డులో మాత్రమే కాంగ్రెస్ గెలిచింది. మంత్రి వివేక్ నేతృత్వంలో గెలిచిన ఏడుగురు కౌన్సిలర్ల తోని మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి కుట్రలు పన్నుతుందని అన్నారు. మా మీద అక్రమంగా కేసులు పెట్టి జైల్‌కు పంపించడం జరిగిందని అన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో గానీ చాలా చోట్ల పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్మార్గంగా, దౌర్జన్యంగా రాజకీయం చేస్తున్నారని దానికి నిదర్శనమే క్యాతన పెల్లి మున్సిపాలిటీ అని అన్నారు. క్యాతన్ పెల్లిలో రౌడీ రాజకీయం నడుస్తుందని, ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనపై అక్రమంగా కేసులు బనాయించి జైల్లో పెట్టడం సమంజసం కాదని అన్నారు. అక్రమ కేసులతో తనను భయపెట్టలేరని,ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటానని అన్నారు. న్యాయ స్థానంపై పూర్తి నమ్మకం ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం పుట్టిందని, తెలంగాణ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని అన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అంతకుముందు మండలంలోని ఇందన పెల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్,మున్వర్ అలీఖాన్,జంగం సంతోష్,శ్రీనివాస్ గౌడ్,కమ్ముల విజయ ధర్మ,ఫజల్ ఖాన్,చెటుపెల్లి సత్యం, శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్,రాములు నాయక్, దుమల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఉన్నతాధికారుల హోలీ వేడుకలు





**ఖానాపూర్ మార్చ్ 4(ప్రజా జ్యోతి) :** ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిలలు ఆనందంగా రంగోలి హోలీ సంబరాలు జరుపుకున్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, బుధవారం సాయంత్రం హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ హోలీ వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ సాయికిరణ్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితర కాబినెట్ సమావేశంలో కలెక్టర్లు పాల్గొన్న సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం అందుబాటులో లేకపోవడం వల్ల బుధవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా ఉన్నతాధికారులు అంతా కలిసి హోలీ జిల్లా ప్రజలకు పండగ గొప్పతనాన్ని హుందాగా చాటి చెప్పారు ఒక్కో పండుగకు ఒక రకమైన సందేశం పూర్వీకుల ద్వారా తెలియజేస్తుందని ఏ పండగ అయినా శాంతి సౌఖ్యాలతో నిర్వహించుకొని కుటుంబాలు ప్రజలు ఆనందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ జానకి షర్మిలలు అన్నారు.

# అభివృద్ధికి అందుబాటులో ఉంటా

- గ్రామపంచాయతీని మొదటి స్థానంలో ఉంచుతా
- అబ్దుల్లాపూర్ సర్పంచ్ దడిగే జయలలిత





**లోకేశ్వరం మార్చ్ 4 (ప్రజా జ్యోతి) :** తమ గ్రామ పంచాయతీని గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అబ్దుల్లాపూర్ సర్పంచ్ దడిగే జయలలిత అన్నారు బుధవారం రోజున ఆమె ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిల్లల సౌకర్యం కోసం ఆటలాడుకోవడానికి బొడిగరాళ్లు కుచ్చుతుండడంతో ప్రధానోపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు మొరం వేసినందున ఆమెను ప్రజా జ్యోతి ప్రతినిధి పలకరించగా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గెలిచినప్పటి నుండి నేటి వరకు గ్రామంలో తాగునీటి సౌకర్యార్థం బోర్లు చెడిపోతే బాగు చేయడం జరిగిందని కచ్చ డ్రైన్ లు సైతం తీయడం జరిగిందన్నారు మహిళా సమైక్య భవనాన్ని కూడా నిర్మిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు మా గ్రామం పునరావాస గ్రామం అయినందున కొన్ని సమస్యలు ఉన్న నేపథ్యంలో నాయకుల సహకారంతో గ్రామాభివృద్ధి కమిటీ తోడుతో దశలవారీగా సమస్యలన్నిం టిని పరిష్కరిస్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ టెర్రరిస్ట్ దాడులను ఖండించండి

**జేరాజు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నిర్మల్ జిల్లా కార్యదర్శి**



**ఖానాపూర్ మార్చి 4 (ప్రజా జ్యోతి) :** ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ టెర్రరిస్ట్ దాడులను ఆపాలని, ఇరాన్ అధ్యక్షుడు అయితుల్లా ఖమేని ను హత్య చేయడాన్ని నిరసిస్తూ ఖానాపూర్ పార్క్ చౌరస్తా లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఐ (ఎం--ఎల్) న్యూడెమోక్రసీ నిర్మల్ - ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి జే రాజు మాట్లాడుతూఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ మిస్సైల్స్, బాంబులతో దాడులు చేసి ఇరానీ ప్రజలను, చిన్నపిల్లలను హత్య చేశారన్నారు. ఇరాన్ అధ్యక్షుడు అయితుల్లా ఖమేని ను, ఆ దేశ ఆర్మీ చీఫ్ అమీర్ హతామీ లను హత్య చేయడాన్ని సిపిఐ (ఎం--ఎల్) న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అమెరికా ఇజ్రాయిల్ చేసిన ఈ దాడి ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధమైనదన్నారు. అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేకుండానే ట్రంప్ అహంకారంతో ఏకపక్షంగా ఇరాన్ దేశంపై యుద్ధానికి పూనుకున్నాడు. ఇరాన్ దేశంలో ఉన్న చమురు నిల్వలను కొల్లగొట్టేందుకు అనేక విధాలుగా అమెరికా ఆ దేశంపై ఒత్తిడి తీసుకొచ్చినా దానికి లొంగకుండా ఉన్న ఫలితంగానే అమెరికా ఇజ్రాయిల్ రెండు దేశాలు కుట్రలు చేసి దాడులు చేస్తున్నాయన్నారు. అయితుల్లా ఖమేని ప్రభుత్వాన్ని మార్చడానికే యుద్ధం చేస్తున్నానని ట్రంప్ బహాటంగా ప్రకటిస్తున్నాడు. కానీ ఆ దేశ అధ్యక్షుడిని మార్చడం పూర్తిగా ఆ దేశ ప్రజలదే అని ట్రంపుకు అధికారం ఎంత మాత్రం లేదన్నాడు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయిల్ అధ్యక్షుడు బెంజిమెన్ నేతన్యాహు నరహంతకుల వలె టెర్రరిస్ట్ దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. పాలస్తీనా దేశంపై కూడా ఇదేరకంగా దాడులు చేసి లక్షలాదిమంది ఆ దేశ ప్రజలను చంపివేశారన్నారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ అంతర్జాతీయ న్యాయ సూత్రాలను కూడా ఉల్లంఘించి పాఠశాలలు, కళాశాలలు, హాస్పిటల్స్ ప్రార్థనా మందిరాల మీద సైతం బాంబుల వర్షాన్ని కురిపిస్తున్నాయన్నారు. గతంలో ఏ ప్రధాని గాని భారత కేంద్ర ప్రభుత్వం గానీ ఇలా ఏకపక్షంగా అమెరికా, ఇజ్రాయిల్ దేశాలకు మద్దతు ఇచ్చింది లేదన్నారు. ఇది నరేంద్ర మోడీ అవలంబిస్తున్న సామ్రాజ్యవాద, పెట్టుబడిదారి,మతోన్మాద, ఫాసిస్టు విధానంలో భాగమన్నారు. ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాదం, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఆపాలని ప్రపంచ శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం--ఎల్)న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, నిర్మల్ డివిజన్ కార్యదర్శి ఎం హరిత, నాయకులు దుర్గం లింగన్న,ఎల్ ఆర్ ఉపాలి, కూడుదుల రాజేష్, గోనె స్వామి, గుట్ల ప్రసాద్, శ్రీనివాస్, మల్లక్క గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారు ల దాడులు నిలిపి వేయాలి

**తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 4, (ప్రజా జ్యోతి) :** ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారు ల దాడులు నిలిపి వేయాలని, దౌర్జన్యకాండను వెంటనే ఆ పి వేయకుంటే మరో పోరాటం త ప్పదని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణే ష్ హెచ్చరించారు. ఈ సంద ర్భంగా గోడం గణేష్ మాట్లాడు తూ భూపాలపల్లి జిల్లాలోని దూదేకులపల్లి రేంజ్ సింగారం బీట్ కాల్వపల్లిలో గత 30,సం వత్సరాలుగా 25, ఆదివాసి కుటుంబాలు 162, ఎకరాల లో వ్యవసాయం భూములలో వ్యవసాయం చేసుకొని జీవి స్తు తమ కుటుంబాలను పో షించుకుంటున్న ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారులు దౌర్జన్య పూరితంగా ఆదివాసులు సా గు చేస్తున్న వ్యవసాయ భూ ములలో అక్రమంగా జెసిబి ల తో కందకాలు తవ్వడాన్ని వెం టనే నిలిపివేయాలని ఆదివా సి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ డి మాండ్ చేశారు. ఆదివాసీ ల పై గత ప్రభుత్వం ఏ విధంగా నైతే ఆదివాసి వ్యతిరేక విధానాలు అవలంబించిందో అదే విధంగా ఈరోజు ప్రజాసేవ ప్ర భుత్వమని చెప్పుకుంటున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తూ వస్తున్నదని, తెలంగాణ రాష్ట్ర వ్యా ప్తంగా ఇప్పటికీ ఆదివాసుల ను వ్యవసాయం చేయకుండా ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోకుం డా అడ్డుకుంటూ ఆదివాసీ లపై దౌర్జన్య కాండ కొనసాగి స్తున్నారని అన్నారు. ఇప్పటి కైనా తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రె డ్డి, మంత్రి ధనసరి సీతక్క, మంత్రి కొండ సురేఖ వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాగు చేస్తున్న అట వీ భూములకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఆది వాసులు సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాల్వ పల్లి ఆదివాసీల సమ స్యను పరిష్కరించి ఆదివాసీ ల పక్షాన నిలబడాలని విజ్ఞప్తి చేశారు. లేని యెడల తెలంగా ణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తు న ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోగోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తో పాటు వెట్టి మ నోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గోడం రేణుక ఆదివాసి మహి ళా సంఘం జిల్లా అధ్యక్షురా లు,ఉయిక ఇందిర ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉప ధ్యక్షురాలు, ఆత్రం గణపతి డివిజన్ అధ్యక్షులు, సలాం వ రుణ్ ఆదివాసి విద్యార్థి సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సోయం లలిత డివిజన్ అధ్య క్షురాలు, వేథమ ముకుంద రా వు, మండల అధ్యక్షుడు కొ ముర గోవిందరావు,తొడసం ప్రకాష్, పుస్నక్ నాగ రావు, కుమ్ర ముకుంద రావు తది తరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడిలో అన్నప్రాసన - పోషకాహార పంపిణీ

- గర్భిణీలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం

వనపర్తి ప్రతినిధి, మార్చి 4 (ప్రజాజ్యోతి): వనపర్తి పట్టణ కేంద్రంలోని 21వ వార్డులో ఎస్సీ–1 అంగన్‌వాడి



కేంద్రంలో సోమవారం ఎన్‌హెచ్‌ఈడీఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మి హాజరై మాట్లాడారు. గర్భిణీలు గర్భధారణ దశ నుంచే సమతుల్య పోషకాహారం తీసుకోవడం వల్ల శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. పుట్టిన వెంటనే శిశువుకు తల్లి ముర్రిపాలు ఇవ్వడం అత్యంత అవసరమని సూచించారు. ఈ సందర్భంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి, 7 నెలల నుంచి 3 సంవత్సరాలు లోపు ఉన్న చిన్నారులకు బాలామృతం, గుడ్లు పంపిణీ చేశారు. తక్కువ బరువు ఉన్న పిల్లలకు పప్పు, పాలు అందజేశారు. ప్రీ–స్కూల్ పిల్లలకు ఆటలు, పాటలు, కథల రూపంలో బోధన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ హాజీరా బేగం, అంగన్‌వాడి సూపర్‌వైజర్ బాలీశ్వరి, టీచర్ లక్ష్మి, ఆయా శాంతమ్మ, వార్డు సభ్యులు చిట్టెమ్మ, కాంతమ్మ, మున్సిపల్ ఫీల్డ్ ఆఫీసర్ ఆకాష్, ఆర్పీ వినాజ్యోతి, పద్మ, ఆశా వర్కర్ నిర్మలతో పాటు గర్భిణీలు, బాలింతలు, తల్లులు, ఏఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపురంలో అంగరంగ వైభవంగా శ్రీ రంగనాయక స్వామి రథోత్సవం

- రూ.32 కోట్లతో సమగ్ర అభివృద్ధి చేపడతాం..

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 4 (ప్రజాజ్యోతి): వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, వనపర్తి రాజవంశీయులు రాజా కృష్ణదేవరావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయం నుంచి పల్లకిలో ఊరేగింపుగా తీసుకువచ్చి రథం వద్దకు





చేర్చారు. అనంతరం ఎమ్మెల్యే తదితరులు రథోత్సవంలో పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, శ్రీరంగాపురం గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాంతాన్ని రూ.5 కోట్లతో టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఆలయ ప్రధాన రహదారి మరమ్మతులకు రూ.2 కోట్లు, అతిథి గృహాల అభివృద్ధికి రూ.1.50 కోట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే రూ.24 కోట్లతో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో శ్రీ రంగనాయక సముద్రం వెనుక ఉన్న పంట పొలాల కాలువలను బలోపేతం చేసి, రంగసముద్రం నుంచి వచ్చే వరదల వల్ల పంట కాలువలు కోసుకుపోకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రంగసముద్రాన్ని అభివృద్ధి చేసి బోటింగ్ సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దిలేటి, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగాపురం మండల నాయకులు శ్రీహరి రాజు, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్, మార్చి 4 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ వార్షిక క్యాలెండర్–2026ను జిల్లా స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆర్ ఇందిర తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రచురించబడిన ఈ క్యాలెండర్‌లో ముఖ్యమైన జాతీయ పండుగలు,



ప్రభుత్వ సెలవులు, ఉర్దూ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వేడుకల వివరాలు పొందుపరచినట్లు వెల్లడించారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, మైనారిటీ సంఘాలు, మదర్సాలు మరియు ప్రజాప్రతినిధులకు ఈ క్యాలెండర్‌లను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉర్దూ భాష, సాహిత్యాభివృద్ధికి తోడ్పడే ఉద్దేశంతో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ప్రతి సంవత్సరం క్యాలెండర్‌ను ప్రచురిస్తోందని తెలిపారు. క్యాలెండర్‌లో ఇస్లామిక్ పండుగలు, ముఖ్యమైన చారిత్రక దినాలు, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల వివరాలు సమగ్రంగా చేర్చినట్లు చెప్పారు. జిల్లాలో ఉర్దూ మాట్లాడే ప్రజలకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాకు మంచి పేరు తీసుకురావాలంటే పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ఆయన పాల్గొని,మంచి ఫలితాలు సాధించడానికి అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు.పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని,ఇందులో మంచి మార్కులు సాధిస్తే ఉన్నత విద్యకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు.తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేలా ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు.పరీక్షల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతిరోజూ సమయాన్ని సక్రమంగా వినియోగించుకుని చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని అన్నారు.అన్ని విషయాల్లో మంచి ఫలితాలు సాధించాలంటే పాఠాలను అర్థం చేసుకుని చదవాలని,ముఖ్యంగా గత ఐదేళ్ల పబ్లిక్ పరీక్షల ప్రశ్నాపత్రాలను అభ్యసించి సమాధానాలు వ్రాయడం ద్వారా మంచి సాధన కలుగుతుందని



చెప్పారు. పరీక్షల్లో చేతివ్రాత స్పష్టంగా ఉండేలా అభ్యాసం చేయాలని సూచించారు.క్లిష్టంగా అనిపించే అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, పదే పదే చదవడం మరియు వ్రాయడం ద్వారా పట్టు సాధించవచ్చన్నారు.వేసవికాలం ప్రారంభమవుతున్నందున విద్యార్థులు తగినంత నీరు తాగుతూ,పోషకాహారం తీసుకోవాలని సూచించారు.విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.మార్కుల ఆధారంగా ఏ,బి,సి,డి కేటగిరీలుగా విభజించి,ప్రణాళికా బద్ధంగా సాధన చేయించాలని తెలిపారు.ఆరోగ్య సమస్యలు ఉన్నా పరీక్షలకు గైర్హాజరు కాకుండా ప్రతి పరీక్షకు హాజరుకావాలని,ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు.తాను పదవ తరగతిలో ఎలా సిద్ధమయ్యారో,ప్రతి సబ్జెక్టును ఎలా అభ్యసించి మంచి ఫలితాలు సాధించారో విద్యార్థులతో పంచుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా రాసిన "విజయోస్తు" లేఖలను పలువురు విద్యార్థులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి,ప్రధానోపాధ్యాయులు రేణుక దేవి,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను సమన్వయంతో విజయవంతం చేయాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహించనున్న 'ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజులపాటు నిర్వహించనున్న కార్యక్రమాలపై బుధవారం





ఐడీఓసి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ నెల 5న మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు,ఎంపీవోలు ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి 99 రోజుల కార్యాచరణకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వం 10 అంశాలతో ఐదు దశల్లో నిర్దేశిత తేదీల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున వాటికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు.మార్చి 6న గ్రామ స్థాయిలో గ్రామసభలు,వార్డు సభలు నిర్వహించాలని తెలిపారు.వివిధ సంక్షేమ పథకాల అమలు,చేపట్టిన అభివృద్ధి పనులపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.భూభారతి,ట్రేడ్ లైసెన్సులు,భవన నిర్మాణ అనుమతులు తదితర దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి కార్యాలయం నుంచి గ్రామ స్థాయి వరకు పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు.వైద్య ఆరోగ్య శాఖ చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.జిల్లాలో ఎన్సీడీ స్క్రీనింగ్,టిబి పరీక్షల్లో వెనుకబాటు ఉన్నందున 99 రోజుల కార్యాచరణలో లక్ష్యాలను చేరుకోవాలని పేర్కొన్నారు.ప్రతి గురువారం మండల స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించి వంద శాతం లక్ష్య సాధనకు కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయం,మహిళా సంక్షేమం,యువత,పర్యావరణం తదితర రంగాల్లోనూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగి జిల్లా రాష్ట్రంలోనే ముందుండేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై కట్టడి చర్యలు తీసుకున్నామని,ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని చెప్పారు.'అరైవ్ అలైవ్'వంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు,వివిధ శాఖల జిల్లా అధికారులు,తహసీల్దార్లు,ఎంపీడీవోలు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

నాగర్ కర్నూల్ మార్చి 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లాలో మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం నిర్వహించనున్న 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం నిర్వహించాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, కార్యక్రమం అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేరువయ్యే విధంగా రూపొందించిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి శాఖ అధికారికి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.

99 రోజులపాటు చేపట్టనున్న ఈ కార్యక్రమంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని ఆదేశించారు.

రోజువారీగా నిర్వహించే కార్యక్రమాలపై అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.

ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడం, పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ





శాఖల పురోగతిపై నివేదికలు సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నమూనాగా నిలిపేలా సమష్టి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమ అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని మరోసారి స్పష్టం చేశారు.రోజువారీగా నిర్వహించే కార్యక్రమాలపై కలెక్టర్ శాఖల వారీగా అధికారులకు వివరించారు. కార్యాలయాలకు అధికారుల సమయపాలన పాటించి హాజరుకావాలని హాజరుకాని సిబ్బందిపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ Whether చేశారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను హెచ్చరించారు.

కార్యక్రమ అమలులో అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు లతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సూచించారు.

ప్రతి శాఖ తమకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయాలని కలెక్టర్

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మార్చి 4 (ప్రజాజ్యోతి): పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గర్ల్స్ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల నిర్వహణ, బోధన విధానం, విద్యార్థినుల విద్యా ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. స్లో లెర్నర్స్‌పై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం వంటశాలను పరిశీలించి ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు. విద్యార్థినులతో మాట్లాడి రాబోయే పరీక్షలకు సమర్థంగా సిద్ధం కావాలని ప్రోత్సహించారు. తదుపరి పెద్దమందడి మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని



సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్, టాయిలెట్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

పెద్దమందడి మండల కేంద్రం, వెల్టూరు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులు ప్రైవేట్ అప్పులు చేయవద్దని సూచిస్తూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారికి మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇంకా గ్రౌండింగ్ ప్రారంభం కాని ఇళ్ల పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. పెండింగ్ బిల్లులు త్వరలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని కూడా పరిశీలించిన కలెక్టర్, లబ్ధిదారులు నమూనా ఇంటిని సందర్శించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ విఠోభా, తహసీల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో పరిణత తదితర అధికారులు పాల్గొన్నారు.

## యువతకు నైపుణ్యాల బాట - ఎస్బీఐ ఆర్ ఎస్ఈటిఐ లో ప్రభుత్వ పథకాలపై అవగాహన శిబిరం

ఎస్ మహబూబ్‌నగర్, మార్చి 4 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాలో యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్‌బీఐ ఆర్‌సేటి ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలపై యువతకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా యువజన శాఖ



ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పారిశ్రామిక రంగానికి సంబంధించిన అవకాశాలు, స్వయం ఉపాధి మార్గాలు, రుణ సదుపాయాలు తదితర అంశాలపై వివరించారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పథకాల ద్వారా లభించే ప్రయోజనాలను అధికారులు వివరించారు. జీఎం ఇండస్ట్రీస్ ప్రతినిధులు యువతకు పరిశ్రమల స్థాపనలో ప్రభుత్వం అందించే సబ్సిడీలు, బ్యాంకు రుణాలు, శిక్షణా కార్యక్రమాలపై సమగ్రంగా తెలియజేశారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి మరియు ఎస్‌బీఐ ఆర్‌సేటి డైరెక్టర్ యువతకు శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యువత అభివృద్ధే దేశాభివృద్ధికి దారితీస్తుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో శిక్షణార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నేత నర్సింహ యాదవ్‌కు సంఘీభావం - కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

మహబూబ్ నగర్, మార్చి 4 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జడ్చర్ల మున్సిపాలిటీలోని కావేరమ్మపేటకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు నర్సింహ యాదవ్‌పై నమోదు చేసిన కేసు నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ కుటుంబాన్ని పరామ



ర్శించారు. ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన ఏ ఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నేపథ్యంలో నర్సింహ యాదవ్‌పై కేసు నమోదు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ చర్యపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజు నేడు నర్సింహ యాదవ్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ధైర్యం చెప్పి, పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటం చేసినందుకు కేసులు నమోదు చేయడం తగదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, మండల అధ్యక్షుడు బుర్ల వెంకటయ్య, టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ మీనాజ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పిరెడ్డిపల్లిలో నీటి ఎద్దడి తీర్చుటకై సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల కృషి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 04( ప్రజా జ్యోతి) అప్పిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మరియు గ్రామంలోని వివిధ వార్డులలో నెలకొన్న నీటి సమస్యను తీర్చుటకై ఈరోజు ఉదయం గ్రామ సర్పంచ్ పోలీస్ వెంకటరెడ్డితో పాటు వార్డు మెంబర్లు





రాజమూర్ అంజి,జుట్టు బాలకిష్టప్ప,బల్ల అనిల్ గ్రామంలో పాడైపోయిన చేతిపంపు మరియు మోటార్లను మరమ్మతు చేయించి బాగు చేయడం జరిగింది. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాల లో ఉన్నటువంటి చేతిపంపు బోరు పాడవడం వల్ల అక్కడున్న విద్యార్థులకు నీళ్ల ఇబ్బంది ఉండడంవల్ల ఈరోజు బాగు చేయించడం జరిగింది. ముఖ్యంగా గత కొన్ని నెలల నుండి ఏడవ వార్డులో నీటి సమస్య ప్రధానంగా ఉండడం వలన వార్డు మెంబర్ రాజమూరు అంజి గ్రామ సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి గారి కృషితో ఈరోజు నూతన కనెక్షన్ ఇప్పించి నేటి సరఫరా అయ్యేటట్టు చేయడం జరిగింది.ఏడవ వార్డు సభ్యులు రాజమూర్ అంజి మాట్లాడుతూ తనపై నమ్మకంతో వార్డు సభ్యునిగా గెలిపించిన ప్రజలకొరకై అహర్నిశలు పనిచేస్తానని,ఏడవ వార్డు అభివృద్ధి కొరకై గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల సహకారంతో ఎల్లవేళల కృషి చేస్తానని, వార్డులో నెలకొన్న వివిధ సమస్యలను ఒకొక్కటి పరిష్కరిస్తామని అన్నారు.అలాగే గ్రామంలో ఏ రకమైన సమస్యలైనా సరే గ్రామ ప్రజల సహకారంతో అందరం కలిసికట్టుగా పనిచేసి అప్పిరెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ బొంబాయి అంజిలమ్మ అనుమంతు,వార్డు సభ్యులు రాజమూర్ అంజి, జుట్టు బాలకిష్టప్ప,బల్ల అనిల్ అన్నారు.

## వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే నాగరాజు జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ



**వర్ధన్నపేట, మార్చి 4, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పుట్టినరోజు సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తూళ్ల రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు మరియు వైద్య సిబ్బందికి పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవే లక్ష్యంగా ఎమ్మెల్యే నాగరాజు పనిచేస్తున్నారని నాయకులు కొనియాడారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీపాద సతీష్ మరియు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, పట్టణ అధ్యక్షులు చెరిపల్లి బాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మారపల్లి అంజన్న, జిల్లా నాయకురాలు రజిత రెడ్డి, నీరటి సమ్మయ్య, పులి శ్రీనివాస్, జగన్, వెంకట్, షేక్ షబ్బీర్, షేక్ బషీర్, రాకేష్, పాక సుజాత తదితర కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగరాజు ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**వర్ధన్నపేట మార్చి 4, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మండలం ఇల్లందలోని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో, వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం నాయకత్వం వహించారు. అనంతరం నాయకులు హన్మకొండకు వెళ్లి ఎమ్మెల్యే నాగరాజు ని శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకంతం, మండల సీనియర్ నాయకులు మరుపట్ల సాయికుమార్, సంకినేని గంగారాజు (ఉప సర్పంచ్, ల్యాబర్తి) తదితరులు పాల్గొన్నారు.

## మృతుడికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నేతలు



**దేవరుప్పుల మార్చి 4, (ప్రజా జ్యోతి):** దేవరుప్పుల మండలం అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు కొంగరి శ్రీనివాస్ తండ్రి కొంగరి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య బుధవారం వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, పాము మోహన్, మేకల సంపత్, ఎండి కాసిం, కౌడగాని అంజయ్య, పులిగిల్ల సుధాకర్, బాషిపల్లి కోటి, కాంటూరి సత్యనారాయణ, పిట్టల సోమయ్య, లోనే మహేందర్, దండు నర్సింలు, దండు కొమురయ్య, నాగారపు యాకయ్య తదితరులున్నారు.

## జింక్రాం తండాలో సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభించిన సర్పంచ్ గూగులోతు సునీత శ్రీనివాస్



**రాయపర్తి మార్చి 4 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,జింకురాం తండా గ్రామంలో బుధవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,ముఖ్య అతిధిగా పాల్గొని,స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన జింకురాం తండా సర్పంచ్ గుగులోత్ సునీత శ్రీనివాసు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ భూక్య సర్వన్,1వ వార్డ్ గుగులోతు శ్రీనూ,2వ వార్డ్ గుగులోతు మైబు,3వ వార్డ్ లకవత్ సురేష్,4వ వార్డ్ భూక్య జ్యోతి 5వ వార్డ్ మలోతు సునీత స్థానిక నాయకులు యాకు నిమ్య రవి ప్రశాంత్ మనోజ్ ధర్మ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం

**- ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా పనిచేయాలి - ఎన్పీడీసీఎల్ అధినేత వరుణ్ రెడ్డి**





**హసన్‌పర్తి,మార్చి-4(ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో విద్యుత్ ప్రమాదాలను పూర్తిగా నివారించడం ప్రధాన లక్ష్యమని సంస్థ అధినేత కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి, క్షేత్రస్థాయి సిబ్బంది కంకణబద్ధులై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. హసన్‌పర్తి ఉపవిభాగం చింతగట్టు పట్టణ విభాగంలో నిర్వహించిన లైన్‌మెన్ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా లైన్‌మెన్ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ భద్రతా పరికరాలు లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ పనులు చేయరాదని స్పష్టం చేశారు. తల కవచాలు, చేతి తొడుగులు, భద్రతా పట్టీలు, భూమి దండలు తప్పనిసరిగా వినియోగించాలని ఆదేశించారు. “మీ ప్రాణం మీ కుటుంబానికే కాదు, సంస్థకూ ఎంతో విలువైనది” అని పేర్కొంటూ అప్రమత్తతే రక్షణ మార్గమని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అధికారుల బాధ్యత అని సూచించారు. అంతరాయాలు తగ్గించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు.

ప్రతికూల పరిస్థితుల్లో తీవ్ర ఎండలు, భారీ వర్షాలు, గాలివానలు వచ్చినా స్తంభాలు ఎక్కి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే లైన్‌మెన్‌ల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరాలో నిర్వహణ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని అభిప్రాయపడ్డారు. ప్రమాదాల నివారణకు సాంకేతిక విధానాలను అనుసరించాల్సిందేనని పేర్కొన్నారు. లైన్ క్లియరెన్స్ ప్రక్రియ పూర్తిగా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారానే జరగాలని, చేతిపద్ధతులకు స్వస్తి పలకాలని కోరారు. వినియోగదారులు తమ ఇళ్లలో లేదా బయట స్వయంగా విద్యుత్ మరమ్మతులు చేయరాదని హెచ్చరించారు. అర్హత కలిగిన విద్యుత్ కార్మికులను మాత్రమే సంప్రదించాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడినా, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద సమస్యలు తలెత్తినా వెంటనే 1912 ఉచిత దూరవాణి సంఖ్యకు సమాచారం అందించాలని కోరారు.

ఈ సందర్భంగా నిర్వహణ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మల్లికార్జున, అనిల్, పి.అశోక్, సత్యనారాయణ, శిరీష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో ‘చేయూత’ పెన్షన్ పంపిణీ కేంద్రం ప్రారంభం

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం” సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**



**నెక్కొండ, మార్చి 04 (ప్రజా జ్యోతి) :** నెక్కొండ పట్టణ ప్రజల సౌకర్యార్థం ఇందిరాగాంధీ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ‘చేయూత’ పెన్షన్ పంపిణీ కేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు, గత సర్పంచ్ ఎన్నికల సమయంలో స్థానిక ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఉపసర్పంచ్ సింగం శ్రావణితో కలిసి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులతో పోలీస్ స్టేషన్ రోడ్డులోని పాత రేడియో స్టేషన్ గదిని పునరుద్ధరించి, 6వ వార్డు నుండి 14వ వార్డు వరకు ఉన్న 9 వార్డుల లబ్ధిదారుల కోసం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో పెన్షన్ కోసం లబ్ధిదారులు రైల్వే ట్రాక్ దాటి అవతలి వైపుకు వెళ్లాల్సి వచ్చేదని, ఆ క్రమంలో ప్రమా దాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతను దృష్ట్యా ఇందిరాగాంధీ విగ్రహం సమీపంలోనే ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. లబ్ధి దారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఉపసర్పంచ్ సింగం శ్రావణి, పంచాయతీ కార్యదర్శి సదానందం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరాబోయిన రమేష్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు రామారపు శిరీష, భూక్యా రవి, మహ్మద్ అమీర్, చల్ల విష్ణు రెడ్డి, దేవనబోయిన విజేందర్, కాంగ్రెస్ నాయకులు చల్లా రగోత్తం రెడ్డి, మూసిన శ్రీనివాస్, కొనిజేటి బిక్షపతి, మాజీ సర్పంచ్ చల్లా చెన్నకేశవరెడ్డి, గరికపాటి కృష్ణ రావు, కొత్తకొండ గణేష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రావుల చిన్న మల్లారెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి జాతరకు కదిలిన కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లు





**కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి**

**నర్సంపేట మార్చి 4 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతరను పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గం నుండి వందలాదిగా కదిలిన కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పూర్వం నుండి హోలీ పర్వదినం నుండి ప్రారంభమయ్యే కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు నర్సంపేట నియోజకవర్గం తో పాటు వరంగల్ జిల్లాలో ప్రభ బండ్లను కట్టే ఆనవాయితీ కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ తరపున నర్సంపేట నియోజకవర్గంలోని వందలాది గ్రామాల నుంచి ప్రభలు కట్టి లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో ఉత్సాహంతో మెల తిరిగి లక్ష్మీ నరసింహ స్వామి కరుణాకటాక్షాలకు పాత్రులై ఈ ప్రాంతమంతా కూడా సుభిక్షంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అంతేకాకుండా కొమ్మల లక్ష్మీ నరసింహ స్వామి ఎంతో మహిమ గల దైవమని ఆ లక్ష్మీనరసింహస్వామి దీవెనలతో నర్సంపేట నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, పెద్ద ఎత్తున ప్రబల వెంట గ్రామాలలోని ప్రజలు,మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భాజా భజంత్రీలతో కాంగ్రెస్ పాటలతో నాట్యాలాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వనం నుండి జనంలోకి నాగులమ్మ





- గండోర్రె గుట్ట వద్ద నాగులమ్మ కు రెండు గంటలకుపైగా ప్రత్యేక పూజలు
- ఎర్రెట్టల గుట్ట నుండి సడాలమ్మ ను తెచ్చిన పూజారులు
- గోదావరి పుణ్య స్నానాలు ఆచరించిన పూజారులు, వడ్డెలు

**మంగపేట మార్చి 04 ప్రజాజ్యోతి :** మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో నాగులమ్మ జాతర రెండో రోజు బుధవారం నాగులమ్మ, సడాలమ్మ రాకతో జాతర ముఖ్య ఘట్టం ప్రారంభమైంది. ఉదయం 11గంటలకు నాగులమ్మ ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్ ఆధ్వర్యంలో ఆదివాసీ పూజారులు వడ్డెలు సమీపంలో ఉన్న గండోర్రె గుట్ట ప్రాంతంలో సుమారు రెండు గంటలకు పైగా నాగులమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే సమయంలో ఎర్రెట్టల గుట్ట వద్దకు వెళ్ళిన పూజారులు సడాలమ్మ కు పూజలు చేసి నాగులమ్మ ను సడాలమ్మ ను అర్ధి బిడ్డల డోలు వాయిద్యాల నడుమ తీసుకు వొచ్చి, లక్ష్మినర్సాపూర్ గ్రామంలో నాగులమ్మకు చెందిన డాలు జెండాలతో ఎదుర్కోలు నిర్వహించారు. అనంతరం రమణక్కపేట సమీపంలో గల గోదావరి నది వద్దకు చేరుకొని పూజారులు ఏడు చెలిమలు తీసి వివిధ రకాల దళాలతో అభిషేకాలు, పుణ్యస్నానాలు నిర్వహించారు. అనంతరం నాగులమ్మ ఆలయానికి తీసుకు వొచ్చి గద్దెల పై ప్రతిష్టించారు.రాత్రి 8 గంటలకు ముంచుపల్లి గ్రామం నుండి అమ్మవారికి చెందిన అవిరేణి కుండలను ఆదివాసీ మహిళలు ఆలయానికి సమర్పించారు.ఆలయ ధర్మకర్త, మెనిజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి, పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా పూజారులు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క, చౌలం భవాని, మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప, వడ్డెలు కోర్స శ్రీకాంత్, మూయబోయిన శివ, తుర్స చిన్నబ్బాయి, కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వర్ రావు, చౌలం వెంకటేశ్వర్లు, కొమరం మాధవ రావు, కొమరం పాపారావు, ఇరప రామకృష్ణ, ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్‌గా ముదురకోల్ల నాగరాజు నియామకం



**పర్వతగిరి మార్చి 4, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్‌గా ముదురకోల్ల నాగరాజును నియమించినట్లు ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ నందగిరి రజినీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవ పరిరక్షణతో పాటు తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాలని నాగరాజుకు సూచించినట్లు తెలిపారు. ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లా వ్యాప్తంగా ఉద్యమకారులను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. కోఆర్డినేటర్‌గా నియమితులైన ముదురకోల్ల నాగరాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ నందగిరి రజినీకాంత్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లులకు కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని ఉద్యమకారుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



## ఎర్రగట్టు గుట్ట బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**హసన్‌పర్తి, మార్చి 04 (ప్రజాజ్యోతి) :** వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, తన జన్మదినం సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శాసనసభ్యుడిని పూర్ణకుంభంతో ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన ఆలయంలో విశేష పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. జన్మదినం సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శాసనసభ్యుడిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా శాసనసభ్యులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, డైరెక్టర్లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మార్క రాజు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సైనిక్ స్కూల్‌లో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ

**పాఠశాల నిర్వహణ తీరుపై అసంతృప్తి**



**ఖానాపురం/మార్చి 4 (ప్రజా జ్యోతి) :** ఖానాపురం మండలం అశోక్ నగర్ సైనిక్ స్కూల్‌ను బుధవారం ఎంపీడీవో వనపర్తి అద్వైత ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న భోజనం నాణ్యత పై అసంతృప్తి వ్యక్తం చేశారు. వార్డెన్, శానిటరీ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదని ఆగ్రహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు పట్టిక, విద్యార్థుల అభ్యసన సామర్థ్యం, ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించి పలు సూచన చేశారు. ఆర్మీ ఇన్స్ట్రక్టర్, కెమిస్ట్రీ లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. తనిఖీ సందర్భంలో పాఠశాల డైరెక్టర్ దామోదర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సెలవులో ఉన్నట్లు పేర్కొన్నారు. పాఠశాలకు రావాల్సిన నిధుల కొరత ఏర్పడడంతో మౌలిక సదుపాయాల కల్పనకు ఆటంకం కలుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.



## లైన్మెన్‌ల పాత్ర అత్యంత కీలకం

**విద్యుత్ ట్రాన్స్‌కో ఏడిఈ పి.సుందర కుమార్**



**చిట్యాల(ప్రజా జ్యోతి) మార్చి 4 :** వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సేవలు అందించడంలో లైన్మెన్ ల పాత్ర అత్యంత కీలకమని చిట్యాల విద్యుత్ ట్రాన్స్ కో ఏడిఈ సుందర కుమార్ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, డీఈ పాపిరెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ ట్రాన్స్ కో ఏడిఈ సుందర కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ లైన్మెన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అంకితభావంతో పనిచేస్తున్న లైన్మెన్ లకు జాతీయ లైన్మెన్ దివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు, వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సేవలందించేందుకు లైన్మెన్ ల పాత్ర ఎంతో కీలకమని, చలి, ఎండ, వాన కాలాలను లెక్క చేయకుండా వినియోగదారులకు నిరంతర విద్యుత్ సేవ లందించడమే వారు లక్ష్యంగా పనిచేస్తారన్నారు. అనంతరం లైన్మెన్‌లను, ఏఎల్ఎంలను, ఆర్టిజన్ కార్మికులను, అన్ మ్యాన్డ్ కార్మికులను, శాలువాలతో ఘనంగా సత్కరించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్లు మరియు సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్లు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బుజిలాపురంలో పల్లె దవాఖాన 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం' లో సన్మాన కార్యక్రమం

మోత్కూరు మార్చి 4 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల పరిధిలోని బుజిలాపురం గ్రామంలో ఉన్న పల్లె దవాఖాన 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం'లో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోత్కూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీ గడ్డం స్వప్న సోమా నర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న హాజరై వైద్య సిబ్బందిని అభినందిం




చారు.<ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమా నర్సయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం పల్లె దవాఖానల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది అంకితభావంతో సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న మాట్లాడుతూ గ్రామ స్థాయిలోనే ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండటం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. పల్లె దవాఖానలను మరింత అభివృద్ధి చేసేందుకు స్థానిక సంస్థలు సహకారం అందిస్తాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మొగ్గుల అనురాధ, కౌన్సిలర్ గానగాని శైలజ, నల్ల మధు, కారాపోతుల వెంకన్న పాల్గొన్నారు. అలాగే డాక్టర్ త్రివేణి, ఊర్మిలతో పాటు వైద్య సిబ్బంది తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి శాలువాలు కప్పి సన్మానించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం

గుండాల, మార్చి 4 (ప్రజా జ్యోతి):
గుండాల మండలం సీతారాంపురం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ



సర్పంచ్ కాళీ పద్మ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.అంగన్వాడీ ద్వారా గర్భిణీలు,బాలింతలకు పోషకాహారం అందించడంతో పాటు చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ టీచర్ జీ. వాణి,ఏఎన్ఎం రేణుక,ఆశ వర్కర్లు కవిత,లావణ్య, ఆయాలు మంజుల,సుశీల,గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి చేతిలో తొలి అక్షరం... వైభవంగా "ముక్తాపూర్‌లో విద్యా వేడుక"

భూదాన్ పోచంపల్లి, మార్చి 4 (ప్రజాజ్యోతి):
మున్సిపాలిటీలోని ముక్తాపూర్ అంగన్వాడి కేంద్రం–2లో బుధవారం





అక్షరాభ్యాసం, ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం మరియు ప్రీస్కూల్ విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. రెండో వార్డు కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షరాభ్యాసం చేసిన చిన్నారులు పోతగల్ల రిత్విక్, కొండమడుగు తన్విన్. చిన్నారులు విద్యాభ్యాసంలో రాణించాలని కౌన్సిలర్ ఆకాంక్షించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం నిర్వహించిన ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశంలో గర్భిణీలు, బాలింతలు మరియు తల్లులకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హేమలత, సువర్ణ, నాగమణి, సురేఖ, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యం పెంచిన విద్యా యాత్ర

గరిడేపల్లి, మార్చి 04(ప్రజా జ్యోతి):
పీఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థుల కోసం నిర్వహించిన వైజ్ఞానిక – వృత్తి విద్యా యాత్ర విజయవంతంగా పూర్తైంది. విద్యార్థుల్లో చారిత్రక అవగాహన, పర్యావరణ చైతన్యం మరియు వృత్తి దిశగా స్పష్టత పెంపొందించడమే లక్ష్యంగా ఈ యాత్రను నిర్వహించారు. యాత్ర లో భాగంగా విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రసిద్ధ చారిత్రక కట్టడం గోల్కొండ కోటను సందర్శించారు.ఈ సందర్భంగా 10,12వ తరగతి విద్యార్థులకు గోల్కొండ చరిత్ర,శిల్పకళా వైభవం,రాజవంశాల పరిపాలన విశేషాలు వివరించడంతో పాటు సాహిత్య –సాంస్కృతిక వారసత్వంపై అవగాహన కల్పించారు.కోట నిర్మాణ శైలి,ధ్వని వ్యవస్థ ప్రత్యేకతలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు నెహ్రూ జూలాజికల్ పార్కు సందర్శించారు. జీవ వైవిధ్యం ప్రాముఖ్యత,వివిధ దేశాలకు చెందిన జంతు–పక్షి జాతులు,ప్రకృతి సమతౌల్యంలో వాటి పాత్ర గురించి ఉపాధ్యాయులు సమగ్రంగా వివరించారు.పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో బాధ్యతా భావం పెంపొందించడంలో ఈ సందర్శన కీలకంగా నిలిచింది.అలాగే భూదాన్ పోచంపల్లిలోని స్వామి రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్లో వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమాలను పరిశీలించారు.డాక్టర్ వసంత కుమారి ఐటీ విద్య ద్వారా లభించే ఉపాధి అవకాశాలు,స్వయం ఉపాధి మార్గాలు,వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై విద్యార్థులకు ప్రేరణాత్మ



కంగా వివరించారు.పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.ప్రసన్న కుమారి మాట్లాడుతూ, చారిత్రక స్థలాల సందర్శన ద్వారా జ్ఞాన విస్తరణ,జీవ వైవిధ్య అవగాహన ద్వారా పర్యావరణ బాధ్యత,వృత్తి విద్యా పరిజ్ఞానం ద్వారా భవిష్యత్ లక్ష్య సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి విద్యా యాత్రలు ఎంతో అవసరమని ఆమె అభిప్రాయ పడ్డారు.విద్యార్థుల్లో చారిత్రక చైతన్యం,పర్యావరణ పరిరక్షణపై అవగాహన,వృత్తి దిశగా స్పష్టమైన దృక్పథం పెంపొందించడంలో ఈ విద్యా యాత్ర ముఖ్యపాత్ర పోషించినట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి.ఈ కార్యక్రమంలో నాగరాజు, సతీష్,శైలజ,డాక్టర్ కందుల శివకృష్ణ,డాక్టర్ బి.శ్రావణ్,చిన్న బాలయ్య,వీర భద్రం,వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్,దామ్లా,శాంతి ప్రియ, మల్లికార్జున్ రెడ్డి,రమేష్,శ్రీను, సంధ్య,అనిల్,ప్రమీల తదితర ఉపాధ్యాయులు పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.

## మాజీ సింగిల్ విండో చైర్మన్ జొన్నలగడ్డ కన్నుమూత

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ రూరల్
మార్చ్ 4( ప్రజాజ్యోతి) :
కోదాడ మండలం దోరకుంట గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు మృతి చెందారు. ఆయన మరణవార్త తెలియగానే కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దోరకుంట గ్రామానికి చేరుకొని వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పార్థివదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పుట్టెడు దుఃఖంలో ఉన్న వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను మల్లయ్య యాదవ్ పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వెంకటేశ్వర్లు ప్రజా క్షేత్రంలో చురుకైన పాత్ర పోషించారని, సింగిల్ విండో చైర్మన్‌గా రైతులకు ఆయన అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కొనియాడారు. ఆయన మరణం దోరకుంట గ్రామ ప్రజలకు మరియు నియోజకవర్గ రాజకీయ వర్గాలకు తీరని



లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్, జాలా శ్రీను, దాసరి వీరబాబు, షేక్ నన్నే సాహెబ్, ముత్తేని రాజమల్లు తదితరులు పాల్గొని వెంకటేశ్వర్లుకు శ్రద్ధాంజలి ఘటించారు. మరణవార్త విన్న పలువురు రాజకీయ ప్రముఖులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పించారు.

## తురక కాశల కోసం పార్లమెంటులో ప్రస్తావిస్తా :ఎంపీ రఘునందన్ రావు

### అసెంబ్లీలో ప్రస్తావిస్తా: బిఆర్ఎస్ నేత హరీష్ రావు
### రఘునందన్ రావు, హరీష్ రావులకు వినతి పత్రం అందజేసిన తురక కాశలు

సంస్థాన్ నారాయణపురం, మార్చి 04 (ప్రజాజ్యోతి):



తురక కాష కార్మికుల సమస్యలను పార్లమెంటులో ప్రస్తావిస్తానని బిజెపి ఎంపీ రఘునందన్ రావు హామీ ఇవ్వగా, అసెంబ్లీలో ప్రస్తావిస్తానని టిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. బుధవారం తురక కాశ కార్మికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ రఘునందన్ రావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావులను వేరువేరుగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే హరీష్ రావులు వేరువేరుగా మాట్లాడుతూ తురక కాష కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్న సంగతి తమకు అర్థమైంది అన్నారు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనకబడి పోయారన్నారు. మీ సమస్యలపై పార్లమెంట్లో ప్రస్తావిస్తానని రఘునందన్ రావు హామీ ఇవ్వగా, అసెంబ్లీలో మాట్లాడతానని హరీష్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తురక కాశ కార్మికుల సంక్షేమ సంఘం రాష్ట్ర



అధ్యక్షుడు ఎస్కే బడే సాబ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్, లీగల్ అడ్వైజర్ యామిన్ భాష, ఉపాధ్యక్షుడు షాదుల్లా వలి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గౌస్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు షేక్ మౌలానా, నాయకులు అబ్దుల్, కరీం, గౌస్, రషీద్, హైదర్ ,ఖాదర్, వలి ,కాసిం, రుక్కుద్దీన్, కరీం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## 55 వ జాతీయ భద్రతా వారోత్సవాలను ప్రారంభించిన డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం

పాలకవీడు, (ప్రజా జ్యోతి ):
సూర్యాపేట జిల్లా,పాలకవీడు మండలం, భవానిపురం సున్నపురాయి గని డెక్కన్



సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం లో 55 వ జాతీయ భద్రతా వారోత్సవాల ను బుధవారం నాడు, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ (పి&ఎ ) సవరం నాగమల్లేశ్వర రావ్, సేఫ్టీ కమిటి జనరల్ సెక్రటరి పి.యస్.రావ్ లు సంయుక్తంగా జెండా ఎగురవేసి, కంపెని కార్మికులు, స్టాఫ్, సెక్యూరిటి సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన, భద్రతా శపథం చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ చీఫ్ జనరల్ మేనజర్ ఎస్ .నాగ మల్లేశ్వర రావ్ మాట్లాడుతూ 2026 సంవత్సరపు జాతీయ భద్రతా నినాదం అయిన " భద్రతను పెంపొందించటానికి ప్రజలను నిమగ్నం చేయండి, విద్యావంతులుగా మార్చి శక్తివంతులను చేయండి " అనే నినాదం గురించి వివరిస్తూ భద్రతను పెంపొందించే విషయం లో ప్రజలను విద్యావంతులను చేయటం, వారికి భద్రత యొక్క అవగాహనను కల్పించటం ద్వారా సమాజంలో, పని ప్రదేశాల వ్యవస్థలో లోపాలు తలెత్తి ప్రమాదాలు జరుగకుండా నివారించేట్లు ఆకస్మిక ప్రమాదాలను సయితం సమర్థవంతంగా ఎదుర్కొనేట్లు ప్రజలను శక్తివంతులుగా మార్చి ప్రజల భాగస్వామ్యంతో వ్యవస్థను పటిష్టం చేయాలని తెలిపారు. డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం 2026 వ సంవత్సరానికి గాను భారత ప్రభుత్వ జాతీయ భద్రతా సమాఖ్య ఆధ్వర్యం లో నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించి విశిష్టమైన గుర్తింపును పొందినదని తెలియచేసారు. ఇట్టి 55 వ జాతీయ భద్రతా వారోత్స వాలలో పాల్గొన్న అందరికి డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం వారి తరపున స్వీట్లు అందచేసారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా ప్రమాద బీమా క్లెయిమ్ ఇవ్వాలి

### భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు

గరిడేపల్లి, మార్చి 04 (ప్రజా జ్యోతి):
డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా ప్రమాద బీమా క్లెయిమ్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రేగులగడ్డ తండా గ్రామంలో కార్మికుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుడు మోటార్ సైకిల్ ప్రమాదం లేదా ఇతర ప్రమాదంలో మరణించినా,₹10 లక్షల



ప్రమాద బీమా ఇవ్వడానికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కూలీ,ఇటుక బట్టిలో పనిచేసే, భవన నిర్మాణ కార్మికుల్లో చాలా మంది నిరక్షరాశులు,ఎక్కువ డ్రైవింగ్ లైసెన్స్ లేని వారే ఉన్నారని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా కార్మికులు ప్రయాణించిన వాహన ప్రమాదాల్లో మరణిస్తే,ప్రభుత్వ ఎక్స్‌గ్రేసియా అమలు చేయాలని కోరారు.వెల్ఫేర్ బోర్డు నమోదైన ప్రతి కార్మికుడు పొందే ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా,గ్రామస్థాయిలో నమోదు & రీన్యువల్ సౌకర్యం అందుబాటులో ఉంచాలన్నారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్చి 13న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో నీలమ్మ,వీరమ్మ,శాంతి, సాలమ్మ,వీరకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ దప్పుల పోటీలో సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం అగ్రస్థానం

గరిడేపల్లి, మార్చి 04(ప్రజా జ్యోతి):
నల్గొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో శ్రీశ్రీశ్రీ రామ లింగేశ్వర స్వామి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి దప్పుల పోటీలో



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం అద్భుతమైన ప్రదర్శనను కనబరిచి మొదటి బహుమతిని సొంతం చేసుకుంది.ఈ ఘనవిజయం స్థానిక సాంస్కృతిక చైతన్యానికి దోహదం చేస్తూ, డప్పు సంగీతంలో యువత ప్రావీణ్యాన్ని ప్రతిబింబింగా నిలిచింది. పోటీ అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ వల్లంపట్ల విద్యాసాగర్ రావు మరియు కమిటీ సభ్యులచే బహుమతులు బృందానికి అందించబడ్డాయి.సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందానికి కవులు, కళాకారులు,రాజకీయ నాయకులు హర్షభరితంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు,పిల్లలు పెద్ద సంఖ్యలో పోటీలను ఆనందంగా చూసి ప్రోత్సహించారు.

## దుర్గమ్మ తల్లి కి మొక్కులు

ఆలేరు మార్చి 4 ప్రజా జ్యోతి :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం



గ్రామంలో దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు గ్రామ మహిళలు నిర్వహించి మొక్కులు సమర్పించారు . ఈ కార్యక్రమంలో మహిళలు సుదగాని సత్యలక్ష్మి, గడ్డమీది బుచ్చమ్మ, ఏదు హేమలత, గడ్డమీది లక్ష్మి, మంగమ్మ, వాని, రాధ, సుమలత, తదితరులు పాల్గొన్నారు

# టాక్సీ కట్టు, గిఫ్ట్ పట్టు

– సర్పంచ్ గంగా జమున మహేష్





**కమ్మర్‌పల్లి మార్చ్ 4,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ లో బుధవారం రోజున గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామసభలో 26-27సంవత్సరానికి సంబంధించి చేయాల్సిన పనులగురించి, నిధుల గురించి చర్చించడం జరిగింది. ఇప్పటివరకు వచ్చిన ఆర్థిక నిధుల వివరాలు ఖర్చులు చెప్పడం జరిగింది. ఇల్లు టాక్స్ లు కట్టే వారిని ప్రోత్సహించడానికి టాక్స్ గృహయజమానులకు డ్రా తీసి విజేతలకు బహుమతులు పంపిణి చేసినట్టు సర్పంచ్ గంగా జమున మహేష్ తెలిపారు.ఇద్దరికి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ప్రసాద్, అర్ ఐ శరత్, లబ్ధిదారులు పాల్గొన్నారు

## సిరికొండలో ఘనంగా
# లైన్మెన్ జాతీయ భద్రత దినోత్సవం




**నిజామాబాద్ రూరల్: మార్చి, 4 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో బుధవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో లైన్మెన్ జాతీయ భద్రత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు లైన్మెన్లు ఎండ, వర్షం, తుఫాను వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. వారి సేవలు అపారమని, సమాజానికి వారు చేస్తున్న సేవలకు ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాలని అన్నారు. భద్రతా నియమాలు పాటిస్తూ అప్రమత్తంగా విధులు నిర్వహించడం ఎంతో ముఖ్యమని సూచించారు.విద్యుత్ శాఖ సిబ్బంది భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ప్రమాదాలను నివారించాలన్నారు. లైన్మెన్లకు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేకంగా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సిరికొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, విద్యుత్ శాఖ సిబ్బంది, సబ్ ఇంజనీర్ గంగారం, లైన్ ఇన్స్పెక్టర్ బాలచంద్రం, లైన్మెన్లు జగన్, సుభాష్, విద్యుత్ ఆపరేటర్లు కాల్ అధికారులు పాల్గొన్నారు.

# శివాలయ నిర్మాణానికి విరాళం అందజేత



**నాగిరెడ్డిపేట్,మార్చి04(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి నాగిరెడ్డిపేట బీజేపీ నాయకురాలు కొండా మిరతాయి రూ.21 వేల111 విరాళంను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయం నిర్మాణానికి విరాళం అందించిన కొండా మిరతాయిను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు.అలాగే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్ లోని సరస్వతిమాత విగ్రహనికి రూ.5 వేలతో రంగులు వేయించినట్లు ఆమె తెలిపారు.మండలంలోని దేవాలాయాలు మనిషి జీవన విధానానికి, ఆద్యాత్మికు, సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి,నారాయణ రెడ్డి,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరావుపేట గ్రామంలో
# హోలీ సంబరాలలో పాల్గొన్న సర్పంచ్ ఉమర్



**కామారెడ్డి రూరల్, మార్చి 4 (ప్రజా జ్యోతి):** ధర్మరావుపేట గ్రామంలో హోలీ పండుగ సంబరాలు ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడ్డాయి. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగుల హోలీతో గ్రామమంతా సందడిగా మారింది. సంప్రదాయ ప్రకారం కాముని దహనం కార్యక్రమాన్ని నిర్వహించి చెడుపై మేలుకు విజయానికి సంకేతంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమర్ పాల్గొని గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు పండుగలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.హోలీ సందర్భంగా యువత, మహిళలు, పెద్దలు రంగులు చల్లి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పిల్లలు ఆటపాటలతో సందడి చేశారు. గ్రామ పెద్దలు, పాలకవర్గ సభ్యులు, యువకులు కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. శాంతి భద్రతల మధ్య హోలీ సంబరాలు ప్రశాంతంగా ముగిశాయి. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ పెద్దలు, యువకులు అప్రమత్తంగా వ్యవహరించారు. ధర్మరావుపేటలో నిర్వహించిన హోలీ వేడుకలు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరిచినట్లు స్థానికులు తెలిపారు.

# కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

– కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 4** బీబీపేట మండల కేంద్రంలో గల రైతు వేదికలో కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు అర్హులైన వారికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పేద మధ్య తరగతి కుటుంబాలకు ఆడ పిల్ల పెళ్లి భారం కాకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం తలపెట్టిన ఈ పథకం ద్వారా ఎంతో మందికి సహాయం అందుతున్నధని తెలిపారు. ఇట్టి చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏపీవో అబ్బ గౌడ్, సెక్రటరీ రమేష్ కుమార్, సర్పంచ్ ఎదుల్ల సాత్విక సాయి, బిజెపి మండల అధ్యక్షుడు అల్లం ప్రవీణ్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క రవీందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు సూరి సురేష్, సీనియర్ నాయకులు ఆముదాల నరేందర్, బట్టుపల్లి రంజిత్ గౌడ్, పోసు శివ కుమార్ మరియు వివిధ గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు, మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ భూమి సమస్యలు, రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మీ పథకాలపై సమగ్ర చర్చ





**కామారెడ్డి రూరల్ మార్చి 4 ప్రజా జ్యోతి** 21, 22వ వార్డు కౌన్సిలర్లను మర్యాదపూర్వకంగా కలిసిన వడ్లూరు జీపీవోలు వడ్లూరు గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి ముఖ్యమైన పరిణామం చోటుచేసుకుంది. వడ్లూరు జీపీవోలు భూమేష్, రవి 21వ మరియు 22వ వార్డు కౌన్సిలర్లను మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై విస్తృత చర్చలు జరిపారు. 21వ వార్డు కౌన్సిలర్ తాటి లావణ్యను, 22వ వార్డు కౌన్సిలర్ ఆఫ్రిన్ సుల్తానాను వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి గ్రామాభివృద్ధి దిశగా చర్చించారు.ఈ సమావేశంలో ప్రధానంగా రెవెన్యూ భూములకు సంబంధించిన సమస్యలు ప్రాధాన్యత పొందాయి. గ్రామంలో భూముల రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్స్, సర్వే నంబర్లలో ఉన్న తేడాలు, వారసత్వ భూముల మార్పిడి, భూ వివాదాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణల అంశాలు వంటి సమస్యలను చర్చించారు. భూమి ల్యాండ్ రికార్డులు సక్రమంగా ఉండేలా రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.అలాగే గ్రామంలో రేషన్ కార్డుల సమస్యలపై కూడా సమగ్రంగా చర్చించారు. అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం, పేర్లు చేర్పించడం, తొలగింపులు సరిచేయడం, ఆధార్ లింకింగ్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఎవరూ అర్హత ఉన్నప్పటికీ పథకాల నుంచి వంచించబడకూడదనే ఉద్దేశంతో ప్రతి దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం గురించి కూడా ఈ సమావేశంలో ప్రత్యేకంగా వివరించారు. అర్హులైన పేద కుటుంబాల బాలికలకు వివాహ సహాయం అందేలా అవసరమైన పత్రాలు సకాలంలో సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని జీపీవోలు సూచించారు. పథకాల అమలులో ఎలాంటి ఆలస్యం జరగకుండా కౌన్సిలర్లు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు.జీపీవోలు భూమేష్, రవి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో చేరేలా కృషి చేస్తామని తెలిపారు. రెవెన్యూ భూమి సమస్యలు పరిష్కారం కావడం గ్రామాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేస్తే వాటిని సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ౌన్సిలర్లు తాటి లావణ్య, ఆఫ్రిన్ సుల్తానాలు మాట్లాడుతూ తమ వార్డుల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కారం దిశగా పనిచేస్తామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి ఇంటికి అవగాహన కల్పించి అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూస్తామని పేర్కొన్నారు. వడ్లూరు గ్రామంలో జరిగిన ఈ సమావేశం ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక సానుకూల అడుగుగా భావిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే గ్రామ అభివృద్ధి వేగవంతమవుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నిరంతర అధ్యయనమే
# గణిత సబ్జెక్టులో విజయానికి సోపానం



**కమ్మర్‌పల్లి మార్చ్ 4,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం పదవ తరగతి గణితం వార్షిక పరీక్ష కోసం ఎలా ప్రిపేర్ కావాలి అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో బాస రాజ గోపాల్ తెలంగాణ గణితఫోరం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి , జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు విద్యార్థులకు వివిధ సూచనలు చేశారు. గణిత పరీక్ష రాసేటప్పుడు సూత్రానికి బాక్స్ గీయాలి, గ్రాఫ్ ప్రాబ్లం చేసినప్పుడు స్కేలు కచ్చితంగా రాయాలి, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శ రేఖలు సమస్యలు చేసేటప్పుడు రఫ్ స్కెచ్ గీయాలి, పెన్సిల్ తోటే గ్రాఫ్ గీయాలి, ప్రతి పేజీలో కుడివైపు కొద్ది భాగాలు చిత్తు పని కోసం కేటాయించుకోవాలి, ప్రశ్న నెంబర్లు కచ్చితంగా రాయాలి, ప్రతి ప్రశ్నను కచ్చితంగా ప్రయత్నం చేయాలి, దత్తాంశం రాస్తే కనీసం మార్కులు వచ్చే అవకాశం ఉంది. ఫలితాన్ని అండర్లైన్ చేయడం గానీ, బాక్స్ గీయడం గాని చేస్తే బాగుంటుంది, గణితం పరీక్ష లో ఫలితానికి కాకుండా చేసే పద్ధతికి కూడా



మార్కులు కేటాయిస్తారు, వెన్ చిత్రాలు, శ్రేడులు లెక్కలు చేసేటప్పుడు ప్రతి స్టెప్ కీలకంగా ఉ ంటుంది,జామెట్రీ నిర్మాణాలు చేసేటప్పుడు చక్కగా చేయాలి, పరీక్ష ప్రారంభంలోని ఆరు మార్కుల ప్రశ్నలు పూర్తిచేసే ప్రయత్నం చేయండి, సంభావ్యత,సమితి లు, స్టాటిస్టిక్స్ అధ్యాయాలు తక్కువ సమయం లో ఎక్కువ మార్కులు సాధించవచ్చు. గణితం లో కనీసం 50 సూత్రాలు,50 నిర్వచనాలు నేర్చుకుంటే 70బి80 మార్కులు సులభంగా సాధించవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర సలహాదారుడు చౌడారపు రాంప్రసాద్ ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యతిరేక పోరు

- రసాయన పరిశ్రమలు మాకు వద్దు - వ్యర్థాలతో మంచాన పడుతున్న పల్లెలు
- పచ్చని పొలాల్లో రసాయన పరిశ్రమల చిచ్చు
- పరిశ్రమలకు వ్యతిరేకంగా పెద్ద మల్లారెడ్డి పాలకవర్గం ఎమ్మెల్యేకి వినతిపత్రం






**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 4 బిక్కనూరు (ప్రజాజ్యోతి)** బిక్కనూరు పట్టణ శివార్లలో గత కొన్ని సంవత్సర క్రితం అనుమతించిన ఎంఎస్ఎన్ పరిశ్రమతో పాటు, ప్రస్తుతం నిర్మాణానికి సిద్ధంగా ఉన్న ఫ్యూజన్ పరిశ్రమలను సైతం మండలం నుండి తరిమి కొట్టాలని పెద్ద మల్లారెడ్డి గ్రామ సభలో తీర్మానించడం జరిగింది. గ్రామస్తులందరి సమక్షంలో జరిగిన ఈ తీర్మాన పత్రాన్ని సర్పంచ్ కోడూరి సాయి గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాన్ని అందించాడు. మండలంలో ఉన్న ఎం ఎస్ ఎన్, ఫ్యూజన్, వేద పరిశ్రమ అనుమతులను వెంటనే రద్దు చేసి పచ్చని పంట పొలాలని కాపాడాలని ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోడూరు సాయ గౌడ్ మాట్లాడుతూ ఈ పరిశ్రమలను రద్దు చేయకపోతే రానున్న కాలంలో ఒకప్పుడు ఈ నెలలో పంటలు పండేవి అని చెప్పుకోవాల్సి వస్తుందని, భావితరాలకు వ్యవసాయాన్ని చూపించుకోలేమని తెలిపారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



**కమ్మర్‌పల్లి మార్చ్ 4,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం కొనసాంద్రం గ్రామంలో బుధవారం రోజున ముగ్గురికి కల్యాణ లక్ష్మి చెక్కు లను సర్పంచ్ బెజ్జరం రాకేష్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ప్రసాద్, అర్ ఐ శరత్, జి పి ఓ శ్యామల, ఉప సర్పంచ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మండలంలో
# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





**కమ్మర్‌పల్లి మార్చ్ 4,ప్రజా జ్యోతి** కమ్మర్ పల్లి మండలం లోని పలు గ్రామాలలో బుధవారం రోజున గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేసినట్లు తహసీల్దార్ ప్రసాద్, అర్ ఐ శరత్ లు తెలిపారు. హాసకొత్తూరు లో ముగ్గరికి, బసిరాబాద్ లో ఇద్దరికి, చౌట్ పల్లి లో ఇద్దరికి, కొనసాంద్రం లో ఇద్దరికి, కోనాపూర్ లో ఇద్దరికి పంపిణి చేసినట్లు తెలిపారు.

# నేడు కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



**కమ్మర్ పల్లి మార్చ్ 4,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రం తో పాటు, ఉప్లూర్ గ్రామంలో మంజూరు ఐనా కల్యాణ లక్ష్మి చెక్కు లను నేడు పంపిణి చేస్తామని తహసీల్దార్ ప్రసాద్, అర్ ఐ శరత్ తెలిపారు. కమ్మర్ పల్లి లో ఎడుగురికి, ఉప్లూర్ లో ఇద్దరికి ఉదయం పంపిణి చేస్తానని తెలిపారు.

# బీబీపేటలో ఘనంగా హోలీ పండగ

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 4** బీబీపేట మండల కేంద్రంలో హోలీ సంబరాలు ఉత్సాహ భరితంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఉ



దయం నుండి యువత, చిన్నారులు, మరియు మహిళలు రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకొని పండగను ఆనందంగా జరుపుకున్నారు. వివిధ సంఘాల యువకులు ప్రత్యేకంగా హోలీ వేడుకలు నిర్వహించుకునీ వాతావరణాన్ని రంగులమయం చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామాల్లో పర్యటించి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని గ్రామాలు రంగుల హరివిల్లుగా మారి ఆనంద క్షణాలు సృష్టించాయి.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

– లోహిత్ సాయి ఆసుపత్రి ఎండీ అమిరిశెట్టి భాస్కర్





**తొగుట, మార్చి 04(ప్రజజ్యోతి):** గ్రామీణ విద్యార్థులకు పట్టుదల ఎక్కువగా ఉంటుందని, వారు తలుచుకుంటే ఎలాంటి లక్ష్యమైనా సాధించడానికి సిద్ధంగా ఉంటారని సిద్దిపేట లోని లోహిత్ సాయి ఆసుపత్రి ఎండి డా.ఆమిరిశెట్టి భాస్కర్ పేర్కొన్నారు. తొగుట మండలంలోని వెంకట్రావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 20 డెస్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు డెస్క్ లు లేకపోవడంతో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విజ్ఞప్తి మేరకు 20 డెస్క్ లు అందించడం జరిగిందని తెలిపారు. తన పాఠశాల విద్యాభ్యాసం స్వగ్రామం తొగుట మండలం పల్లెపహాడ్ లోని ప్రభుత్వ పాఠశాలలోనే జరిగిందని, డాక్టర్ కావాలని కష్టపడి కృషి చేయడంతో ప్రొఫెసర్ స్థాయికి ఎదగడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు పేదరికంను సవాల్ గా స్వీకరించి ముందుకు సాగాలన్నారు. చదువుతోనే ఏదైనా సాధ్యమని, చదువు ద్వారానే తాను ఈస్థాయికి చేరుకోవడం జరిగిందన్నారు. ప్రణాళికాబద్ధంగా అభ్యాసం చేస్తే ఏదైనా సాధ్యమేనని ఆయన విద్యార్థులకు సూచించారు. వెంకట్రరావుపేట పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కోసం తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా 9వ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందించారు. ఎంఈవో నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం డా.భాస్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని మరికొంతమంది దాతలు ముందుకు రావాలని కోరారు. డెస్క్ లు అందించిన డా. భాస్కర్ ను గ్రామ సర్పంచ్ బండారు కవిత స్వామిగౌడ్, హెచ్.ఎం.నయీమా కౌసర్ లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, ప్రముఖ కవి బండకాడి అంజయ్యగౌడ్, కార్యదర్శి రవీందర్, ఉప సర్పంచ్ లచ్చొల్ల లింగం, వార్డు సభ్యులు వడ్డె లలిత నర్సింహులు, జహంగీర్, పిట్ల వెంకటేష్, ఎంగలి నరేందర్, మిద్దె శ్రీనివాస్, కత్తుల రాణి రమేష్, వడ్డె శ్యామల నర్సింహులు, గ్రామ పెద్దలు డబ్బికారి పెంటోజి, పులిగారి శివయ్య, సుతారి రాములు, ఈదగల్ల పర్శరాములు, బెజ్జనమైన శ్రీనివాస్, కనకరాజు, రాంబాబు, కల్లెపు నరేష్, కర్ణాకర్, పులిగారి లక్ష్మణ్, నవీన్, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ పనులను నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట , మార్చి 04 ,(ప్రజాజ్యోతి):** మంజూరైన ఈజీఎస్ పనులను నిర్దేశిత కాలంలో పూర్తి చేసి నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద జరుగుతున్న నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ,కొనసాగుతున్న పనుల పురోగతిని శాఖల వారీగా పరిశీలించారు.జిల్లాలో అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, సబ్ సెంటర్లు, గ్రామ మహిళా సమాఖ్య భవనాలు, ఫుడ్ గ్రెయిన్ నిల్వ గోదాములు, సిసి రోడ్లు, పాఠశాలల్లో ప్రహరీ గోడలు, మరుగుదొడ్ల వంటి పనులపై వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణాన్ని ప్రాధాన్యంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రాబోయే 15 రోజులు అత్యంత కీలకమని, పనులను ప్రణాళికాబద్ధంగా రోజువారీ పురోగతితో ముందుకు తీసుకెళ్లాలన్నారు . నిర్మాణం పూర్తయ్యే వెంటనే మాస్టర్ జనరేట్ చేసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమం కోసం నియోజకవర్గం, మండలం, గ్రామాల వారీగా ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉండాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పంచాయతీరాజ్ ఈఈ చిరంజీవి, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

– జిల్లా కలెక్టర్ హైమావతి



**కొండపాక, మార్చి4 (ప్రజాజోతి ):–**కొండపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్లను పరిశీలించి వివరాలు సేకరించారు. పిహెచ్సి పరిధిలోని గ్రామాల సబ్ సెంటర్లలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు సమయపాలన పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అవసరమైన మందులు, వైద్య పరికరాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచి రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని సూచించారు.

# స్వయం పాలనతో బాధ్యతలు తెలుస్తాయి



**కొండపాక మార్చి 4 (ప్రజా జ్యోతి ):–**విద్యార్థులు స్వయం పరిపాలనతో తమ బాధ్యతలను తెలుసుకుంటారని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూర్ పల్లి మండలంలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా మనోహర్, ఎంఈఓగా ఆదర్శణ, ప్రధానోపాధ్యాయురాలుగా చిన్మయి, ఉపాధ్యాయులుగా, ప్రణవి, లాస్య, సాయికృష్ణ, శివకుమార్, భానుప్రకాష్, ప్రణీత్ అటెండర్ గా రక్షిత్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ప్రధానోపాధ్యాయులు సి హెచ్ రవి, సి అర్ పి సంతోష్, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన కార్మికురాలిని

# పరామర్శించిన సీఐటీయూ నేతలు



**సిద్దిపేట రూరల్, మార్చి 04 ,(ప్రజాజ్యోతి):** నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన వర్కర్గా పనిచేస్తున్న పిడిశెట్టి నరసవ్వ ఇటీవల విధులు నిర్వహిస్తుండగా పప్పు కుక్కర్ పేలడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో సీఐటీయూ జిల్లా నాయకుడు చల్లారపు తిరుపతి రెడ్డి బాధితురాలిని బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో జరిగిన ప్రమాదానికి గురైన కార్మికురాలిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. బాధితురాలి వైద్య ఖర్చులను తక్షణమే భరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పక్షుల వల్ల కలిగే నష్టానికి రక్షణ జాలి వినియోగం

– సిరిసిల్ల బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు – పొద్దుతిరుగుడు పంటలో రక్షణ జాలి పై రైతులకు అవగాహన కార్యక్రమం



**తొగుట, మార్చి 04 (ప్రజాజ్యోతి):** పొద్దు పంటకు పక్షుల వల్ల కలిగే నష్టానికి రక్షణ జాలి వినియోగంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, సిరిసిల్ల బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల చెందిన వ్యవసాయ విద్యార్థులు బుధవారం తొగుట మండలం కాన్గల్ గ్రామ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి పొద్దుతిరుగుడు పంటలో రక్షణ జాలి అంశంపై ఒక సమాచార కేంద్రంను ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ పొద్దుతిరుగుడు పంటలో పుష్ప దశ నుండి గింజలు ఏర్పడే దశ వరకు పక్షుల వల్ల కలిగే నష్టాన్ని నివారించేందుకు రక్షణ జాలి వినియోగం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని, ఈ సమాచార కేంద్రం ద్వారా వ్యవసాయ విద్యార్థులు రైతులకు పలు అంశాలను వివరించామన్నారు. పొద్దుతిరుగుడు పంటలో రక్షణ జాలి అవసరమని, రక్షణ జాలి వేయవలసిన సరైన దశలు, పొద్దుతిరుగుడు పంటకు అనువైన జాలి రకాలు, రక్షణ జాలి అమర్చే విధానం, రక్షణ జాలి వలన కలిగే లాభాలు, ఆర్థిక ప్రయోజనాలు చార్ట్లు, ప్రత్యక్ష వివరణల ద్వారా రక్షణ జాలి ఎలా పక్షుల దాడి నుంచి పంటను కాపాడి దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందో రైతులకు స్పష్టంగా వివరించామన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ రైతుల నుండి మంచి స్పందన లభించిందని, రైతులు తమ పొలాల్లో రక్షణ జాలి పద్ధతిని అనుసరించి పంట నష్టాలను తగ్గించుకోవాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు సూచించారు.

# ప్రణాళికతో చదివితే విజయం సొంతం

– ప్రముఖ మోటివేషన్ డాక్టర్ గోపాల సుదర్శన్



**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 04:** బుధవారం రోజు హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని పీమా శ్రీ జడ్పీహెచ్ఎస్ కూచన్ పల్లి విద్యార్థులకు ప్రేరనాత్మక తరగతులు నిర్వహించ డానికి. విచ్చేసిన. ప్రముఖ మోటివేషన్ డాక్టర్ గోపాల సుదర్శన్ విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ..ఈ నెలలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రముఖ మోటివేషన్ డాక్టర్ గోపాల సుదర్శన్ అసోసియేట్ ప్రొఫెసర్ గవర్నమెంట్ పీజీ కాలేజ్ ,సిద్దిపేట్ జిల్లా సూచించారు .ప్రణాళికబద్ధముగ చదివితే విజయం ఖాయమని ఆయన తెలిపారు .విద్యార్థుల సక్సెస్ అనేది. వారి ఎంచుకున్న రంగంపై ఆధారపడి ఉంటుందని, ఒక్కసారి నిరుత్సాహపడితే భవిష్యత్తులో ఏమి సాధించలేమని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా తన గమ్యాన్ని చేరేవరకు ఒకే కోణంతో ఆలోచించకుండా అనేక కోణాల రూపంలో ఆలోచించి ముఖ్యంగా పాజిటివ్ దృక్పథంతో ఉండివిద్యార్థులందరూ ప్రతి చిన్న విషయాన్ని తరగతి గదిలో ఆలోచించే తత్వాన్ని మరియు నిబద్ధత ఉంది ముఖ్యమైన సబ్జెక్టులపై అవగాహన పెంచుకొని విశ్లేషణాత్మకంగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చు అని ఆయన అన్నారు.కార్యక్రమానికి చేసిన మరొక ముఖ్య అతిథి జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామస్వామి ప్లానింగ్ కోఆర్డినేటర్ సిద్దిపేట జిల్లా. గారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దేశ భవిష్యత్తు విద్యార్థుల. విజయాల పైన ఆధారపడి ఉందని.ఈ దశలో విద్యార్థులందరూ.. సోషల్ మీడియా మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధుమోహన్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలకు సమయం తక్కువ ఉన్నదని మిగిలిన ఈ సమయాన్ని వృధా చేయకుండా క్రమశిక్షణతో చదివి జిల్లాలోని మన పాఠశాలను పాఠశాలను. పదవ తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో ఉండే విధంగా ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్ ఉపాధ్యాయ బృందం పంతంగి శ్రీనివాస్ ఎల్ మల్లారెడ్డి శశి కుమార్ రెడ్డి, వినోద్ సంతోషి కుమారి, కృష్ణవేణి ,విమల తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రుణ మేళాలు నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట, మార్చి 04 ,(ప్రజాజ్యోతి):** రబీ సీజన్ దృష్ట్యా ప్రత్యేక రుణ మేళాలు నిర్వహించి పంట రుణాలు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు.జిల్లా కేంద్రంలోని ఐడీఓసి సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ ,డిస్ట్రిక్ట్ లెవల్ రివ్యూ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. 2025--26 ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసిక ప్రగతిపై జరిగిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్య రంగంలో రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు.మహిళా రైతులకు రుణాల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.మహిళా సంఘాలు, పీఎం ఎఫ్ఎంఈ, పీఎం ఈజీపి, ఎంఎస్ఎంఈ పథకాల లక్ష్యాలను సాధించాలని, పీఎం కిసాన్ లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని 775 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ పురోగతిపై ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశం ముగింపులో 2026--27 సంవత్సరానికి సంబంధించిన ప్రొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎల్డిఎం హరిబాబు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరం.. కురిపిస్తుంది కాసుల వర్షం!

– మట్టి' అక్రమార్కుల పాలు





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మండలంలో కాళేశ్వరం కాలువ, మట్టి మాఫియాకు అక్షయపాత్రలా మారి కాసుల వర్షం కురిపిస్తుంది. గతంలో కాలువ తవ్వకం కోసం తీసి కుప్పలుగా పోసిన మట్టిని, కాలువ భూముల్లోని ఇసుకను అక్రమార్కులు యథేచ్ఛగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా రెడ్డిపల్లి, మంతూర్ గ్రామ శివార్లలో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.

**చీకటి మాటున మాఫియా దోపిడీ**

అక్రమార్కులు రాత్రి మరియు తెల్లవారుజాము సమయాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని, ఇసుకను లోడ్ చేసి నర్సాపూర్ పొరుగున ఉన్న ఇతర ప్రాంతాలకు తరలిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నారు. గతంలో ప్రాజెక్టు పనులు వేగంగా జరిగిన సమయంలో నిఘా ఉండేదని, కానీ ప్రస్తుతం పనులు నిలిచిపోవడంతో అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**నిఘా కరవాయే.. దోపిడీ శురువాయే!**

ప్రస్తుతం పనులు నిలిచిపోవడంతో అక్రమార్కులకు అడ్డే లేకుండా పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. విలువైన ప్రభుత్వ సంపద కొల్లగొడుతున్నా సంబంధిత శాఖల అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే నిఘా ఏర్పాటు చేయాలని, దోపిడీకి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ఎంపీ నిధులతో గ్రామ ప్రజల

# దాహం తీర్చిన సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్



**నారాయణఖేడ్ మార్చ్ 4 (ప్రజా జ్యోతి)** జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ నిధులతో తర్నల్ గ్రామం లో నీటి ఎద్దడి లేకుండా తొర్నల్ గ్రామ ప్రజల శాశ్వత నీటి సమస్య రాకుండా ముందస్తుగ ఎంపీ నీదులతో బోర్ ను సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ బోర్ వేయించి గ్రామ ప్రజల దాహం తీర్చారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందు చూపుతో ఎప్పటికప్పుడు గ్రామ సెక్రటరీ, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ తో గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్య కుండా ముందుచూపుతో పరిష్కరిస్తున్న సర్పంచ్ సంగమేశ్వర్ సేవలు మంచిగా అందిస్తున్నారని గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంబోజి, వార్డ్ మెంబర్లు మరియు గ్రామ పెద్దలు మల్లికార్జున్ పటేల్, మాజీ సర్పంచ్ లు సంగారెడ్డి, గంగప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖలేద్, నర్సింలు, నిజేందర్ రెడ్డి, నర్సారెడ్డి, సంజీవ్ కుమార్, రాహుల్ పాటిల్, బిరాదర్ జగన్నాథ్, సంగయ్య స్వామి, శివరయ్య, అర్జున్, సగ్గం రాములు, ఉస్మాన్ మియా, లాలప్ప తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు ఎండాకాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేలా ఈ చర్య తీసుకున్నందుకు ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా నిరంతరం కృషి చేస్తున్న ఎంపీ సేవలు ప్రశంసనీయం అని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

### మనస్తాపంతో

# యువకుడు ఆత్మహత్య

**కొండపాక మార్చి 4 (ప్రజా జ్యోతి ):–**ప్రేమ వ్యవహారంలో మనస్తాపానికి గురై ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో చోటుచేసుకుంది. త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ టి. లక్ష్మీబాబు తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సౌరబ్ కుమార్, ప్రదీప్ కుమార్ అన్నదమ్ములు. వీరు గత మూడు సంవత్సరాలు గా అల్యూమినియం సంస్థలో పనిచేస్తూ దుద్దెడ గ్రామంలో అద్దెకు నివాసం ఉంటున్నారు. ఈ నెల 3వ తేదీ రాత్రి ప్రదీప్ కుమార్ తన గదిలో ఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.సహోద్యోగులు గుర్తించి వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.గతంలో కలిసి పనిచేసిన ఓ యువతిని ప్రేమించిన ప్రదీప్, ఆమె పెళ్లి చేసుకోవడంతో మనస్తాపానికి గురై ఈ దారుణానికి పాల్పడి ఉండవచ్చని సోదరుడు సౌరబ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

### డాక్టర్ బిఆర్ అంబేద్కర్

# భవనానికి స్థలం కేటాయించాలని వినతి



**రాయికోడ్ మార్చి 04 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు మోహన్ ఎమ్మార్వో ఆశాజ్యోతి గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ భవనం నిర్మాణం ద్వారా సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు.అలాగే దళితులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన స్థలాన్ని కేటాయించాలని ఆయన కోరారు.

### జిల్లా కలెక్టర్ను

# కలిసిన అదనపు ఎస్పీ



**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 04:** మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రతిమా సింగ్ ని మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు.

## విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

- సబ్‌డివిజన్ షీ టీం ఇన్‌చార్జ్ నర్సిములు
- షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు







**పరిగి, మార్చి 04 (ప్రజా జ్యోతి) :** జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అలాగే పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు బుధవారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని నియే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో పరిగి సబ్‌డివిజన్ షీ టీం ఇన్‌చార్జ్ నర్సిములు ఆద్వర్యంలో షీ టీం పనితీరుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే అత్యవసర సేవల కోసం 100 డయల్, షీ టీం హెల్ప్‌లైన్ 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఇక బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై (హెల్ప్‌లైన్ నం: 1930) విద్యార్థులకు స్పష్టమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రవూఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. షీ టీం సభ్యులు సావిత్రి, శోభ కూడా హాజరై విద్యార్థులకు చట్టపరమైన అవగాహన కల్పించారు. పోలీసు అధికారులు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద ఘటన గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## వికారాబాద్‌లో అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

### చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 4 (ప్రజా జ్యోతి) :** జిల్లాలోని ఎన్నపల్లి ఒకటి, రెండు అంగన్వాడీ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, హాజరు నమోదు పుస్తకాలు, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. పిల్లలతో ముచ్చటించిన కలెక్టర్ ఆహారం నాణ్యతపై ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సప్లిమెంటరీ పోషకాహార వివరాలు తెలుసుకున్నారు. సిబ్బందికి పిల్లల ఆరోగ్యం, శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అదేవిధంగా మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను పరిశీలించారు. అదే ప్రాంగణంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ఇంగ్లీష్ కథలు చదివించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ఐక్యత శాంతి ప్రచార సైకిల్ యాత్ర జయప్రదం కావాలి

### కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 4 (ప్రజా జ్యోతి) :** రోడా మేస్త్రి నగర డివిజన్ మద్దుమ్ నగర్ చెందిన స్టీవెన్ హైదరాబాద్ కన్యాకుమారి కాశ్మీర్ వరకు భారతదేశ ఐక్యతను సర్వ మతాల ఐక్యతను చాటి చెబుతూ సైకిల్ యాత్ర చేపట్టాడు రోడా మేస్త్రి నగర్ డివిజన్ మగ్దుం నగర్ లో ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు గూడ ఐలయ్య గౌడ్ స్టీవెన్ చేసే సైకిల్ యాత్రను ప్రారంభించి మాట్లాడుతూ సామాజిక సాంఘిక దృక్పథం కలిగిన స్టీవెన్ చేస్తున్న సైకిల్ యాత్ర విజయవంతం కావాలని హైదరాబాదు నుండి కన్యాకుమారి కాశ్మీర్ వరకు 365 రోజులు భారతదేశ శాంతి యాత్ర యూనిట్ ఆఫ్ ఇండియా జయప్రదం కావాలని అన్నారు కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ కాశ్మీర్ టు కన్యాకుమారి పాదయాత్ర నిర్వహించి మతోన్మాద బిజెపి మత విద్వేషాన్ని నివారించి దేశా ఐక్యతను చాటిచెప్పారు వారి స్ఫూర్తితో దేశ ఐక్యతకు దేశ శాంతికి రాజ్యాంగ పరిరక్షణకు ఇలాంటి యాత్రలు జరగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ రామారావు పంతులు ఆశీర్వచనములు ఇచ్చి సైకిల్ యాత్రను ప్రారంభించారు

## పుట్టినరోజు కానుకగా కేజీబీవీకి సౌండ్ సిస్టమ్



**చేవెళ్ల మార్చి 04(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)కు సౌండ్ సిస్టమ్ అందజేశారు. భాజపా నాయకులు అత్తెలి మధుసూదన్ రెడ్డి--సాహితీ దంపతుల కుమారుడు అనిరుద్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రూ.20 వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను పాఠశాలకు బహూకరించారు. విద్యార్థినుల విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలకు ఇది ఉపయోగపడుతుందని పాఠశాల వర్గాలు తెలిపాయి. అనంతరం విద్యార్థినులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్వేత రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల అవసరాలను గుర్తించి సహకారం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎఫ్ స్టీన్ ఫైల్స్‌పై ప్రధాని స్పందించాలి






**మహిళా కాంగ్రెస్ డిమాండ్**

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 04 (ప్రజాజ్యోతి) :** ప్రపంచవ్యాప్తంగా సంచలనం రేపిన జఫ్రీ ఎప్స్టీన్ కేసుకు సంబంధించిన ఎఫ్ స్టీన్ ఫైల్స్‌లో భారత కేంద్ర మంత్రుల పేర్లు ఉన్నాయని వస్తున్న వార్తలపై ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే స్పందించాలని జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కె. సంతోష రాజు డిమాండ్ చేశారు. ఎఫ్ స్టీన్ ఫైల్స్‌లో పేర్లు ఉన్న కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా, రాష్ట్ర అధ్యక్షురాలు మోగిలి సునీత రావు ఆదేశాల మేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంతోష రాజు నాయకత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష రాజు మాట్లాడుతూ, దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అనేక అఘాయిత్యాలు జరుగు తున్నాయని ఆరోపించారు. ఎఫ్ స్టీన్ ఫైల్స్‌లో భారత మంత్రుల పేర్లు వెలుగులోకి రావడం దేశానికి దౌర్భాగ్యకరమని పేర్కొన్నారు. పేర్లు ఉన్న వారిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని ప్రధాని మోదీని ప్రశ్నించారు. ఎఫ్ స్టీన్ ఫైల్స్‌కు సంబంధించిన వీడియోలు చూస్తేనే ఒళ్లు గగుర్పొడుస్తుందని, చిన్నారులపై జరిగిన దారుణాలు మానవత్వాన్ని కలచివేస్తున్నాయని అన్నారు. ఎఫ్ స్టీన్ ఫైల్స్‌లో పేరు ఉన్న కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరిను వెంటనే సస్పెండ్ చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు రిజ్వానా, అమినా బేగం, నజీమా బేగం, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపు**

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 04 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా, వసతి, భోజన సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. ముందుగా కిచెన్, వంటగది పరిశుభ్రతను తనిఖీ చేసి బియ్యం, పప్పులు, గుడ్లు, కూరగాయలు తదితర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. రోజువారీ ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు సమతుల్యంగా ఉన్నాయా? విద్యార్థులు ఎంత పరిమాణంలో తీసుకోవాలో తెలుసా? అని ప్రశ్నించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్, వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారో తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ ఏడాది పదో తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి సమాధానాలను పరిశీలించారు. ఈ సంవత్సరం పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి సహా అన్ని తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన పాఠాలను క్రమంగా చదవాలని, రాయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల హాజరు వివరాలను హాజరు రిజిస్టర్ల ద్వారా పరిశీలించారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ స్వరూప, ఎంఈఓ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వరూప్ నగర్‌లో రూ.1.82 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణం






**మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్ మార్చ్ 4 మన ప్రజాశక్తి :** ఉప్పల్ డివిజన్‌లోని స్వరూప్ నగర్‌లో రూ. 1.82 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నట్లుగా మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఇప్పటికే రూ. 69 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టినట్లుగా చెప్పారు రజిత పరమేశ్వర్ రెడ్డి బుధవారం స్వరూప్ నగర్ లో కాలనీ వాసులతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తోందని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా తెలిపారు ఈ కార్యక్రమం లో స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ వెంకటేశ్వర్ రెడ్డి, సిద్దేశ్వర్, పూజారి హనుమంతు సల్ల ప్రభాకర్ రెడ్డి అమరేందర్రావు శ్రీనివాసరెడ్డి, జ్ఞానేశ్వర్, సత్యనారాయణ, ఆనంద్ ప్రభు, కుమార్, పిసటి అంజిరెడ్డి, వెంకటేష్, రాకేష్ నాయక్, సురేష్, పవన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ ఆధ్వర్యంలో ఘనంగా "మోహే రంగ్దే సీజన్ 3.0"

### ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్







**బోయినపల్లి, మార్చి 04 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ పరిధిలోని బోయిన్‌పల్లి మల్లారెడ్డి గార్డెన్స్‌లో మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "మోహే రంగ్దే సీజన్ 3.0" హోలీ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ హోలీ పండుగ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. చెడు పై మంచి గెలుపుకు సూచికగా 'కామ దహనం'తో ప్రారంభమయ్యే హోలీ పండుగ మన జీవితాల్లో కొత్త రంగులు నింపుతుందని ఆయన పేర్కొన్నారు. మల్లారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన ఈ వేడుకలకు ప్రత్యేకంగా ప్రవేశ టికెట్లను ఏర్పాటు చేశారు. ఈ టికెట్ ద్వారా పాల్గొనేవారికి రెయిన్ డాన్స్, ఆర్గానిక్ కలర్స్, ఫోమ్ డాన్స్, లిప్ స్మాకింగ్ బఫే, కిడ్స్ ప్లే ఏరియా, వైబ్రెంట్ ఫోటో బూత్స్ వంటి అనేక వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యులు కలిసి ఆనందంగా పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

హోలీ మ్యూజిక్ కార్యక్రమంలో ప్రధాన డీజే ఢిల్లీ కశిష్ రాథోర్, గ్రూవ్ స్పెషలిస్ట్ డీజే మనీష్, ఈవెంట్ ఎనర్జైజర్ రాఘవ్ రెడ్డి, షో స్టాపర్ ఎం.సి. దీక్ష నావని ఆధ్వర్యంలో డీజే మరియు నృత్య ప్రదర్శనలు సందడి చేశాయి. ఈ కార్యక్రమంలో మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ సంస్థ ఛైర్‌పర్సన్ విరా ఆర్తి చొరరియా, వైస్ చైర్మన్ విర్ నవీన్ దాస్సని, మెగా ప్రాజెక్ట్ హెడ్ విర్ మహావీర్ లోహియా, సెక్రటరీ విర్ ఆదిత్య పరక్, కోశాధికారి విర్ అక్షయ్ సూరన్ తదితరులు పాల్గొన్నారు. హోలీ పండుగ సందర్భంగా బంధుమిత్రులతో కలిసి ఆనందాన్ని పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ సంస్థ ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు.

## ఎల్మకన్నలో జీవవైవిధ్య కమిటీ ఏర్పాటు

### చైర్మన్గా గ్రామ సర్పంచ్ బి నరేష్



**తాండూరు మార్చ్ 4 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం ఎల్మకన్న గ్రామములో నూతనంగా జీవ వైవిధ్య కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్‌గా గ్రామ సర్పంచ్ బి నరేష్, సెక్రటరీగా పంచాయతీ కార్యదర్శి సరితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీ రాజ్ శాఖ ఆదేశాల మేరకు స్థానిక గ్రామ పంచాయతీలో ఏడుగురు స్థానిక సభ్యులలో ఇద్దరు మహిళలు, అన్ని వర్గాలకు చెందిన ముగ్గురు సభ్యులకు అవకాశం కల్పించారు. ప్రధానంగ స్థానిక జీవ వనరుల పరిజ్ఞానంపై సమగ్ర సమాచా రాన్ని నమోదు చేయడం, వాటిని సంరక్షించ డం, స్థానిక వనరులను స్థిరంగా ఉపయో గించడం వంటివి బాధ్యతలు ఉంటాయని సర్పంచు నరేష్ చెప్పారు. జాతీయ జీవవైవిధ్య అథారిటీ (ఎన్‌బిఏ)రాష్ట్ర జీవవైవిధ్య బోర్డులు సాంకేతిక మద్దతు తెలుపుతూ మార్గదర్శకాలు జారీ చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్థానిక ప్రజలు ఉన్నారు.

## సోదర భావంతో పండుగలు జరుపుకోవాలి

### హోలీ వేడుకలలో కౌన్సిలర్ ఇర్షాద్



**తాండూరు మార్చ్ 4 ప్రజాజ్యోతి :** ప్రతి ఏటా జరుపుకునే పండుగలలో కుల మతాలకు అతీతంగా సోదర భావంతో జరుపుకోవాలని 7వ వార్డు కౌన్సిలర్ ఇర్షాద్ స్థానిక ప్రజలతో కలిసి హోలీ వేడుకలు నిర్వహించారు. బుధవారం రోజు ఎన్టీఆర్ కాలనీలో స్థానిక ప్రజలతో కలిసి హోలీ పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు తీరొక్క రంగులు చల్లుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఎవరికి హాని చేయని విధంగా స్వచ్ఛమైన రంగులను చల్లుకోవడం సంతోషాన్నిచ్చిందని కౌన్సిలర్ ఇర్షాద్ చెప్పారు. పండుగలు ఏవైనా ఎవరి సాంప్రదాయాల ప్రకారం వారు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు యువకులు తదితరులు ఉన్నారు.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు

### యువత కేరింతల మధ్య హోలీ సంబరాలు



**బషీరాబాద్ మార్చి 4 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలంమండల కేంద్రంలో బుధవారం జీవన్గి బద్లాపూర్, దామర్ చెడ్ నవాంద్గి తదితర గ్రామాలు తండాలలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. రంగుల పండుగ ప్రసిద్ధి చెందిన హోలీ సందర్భంగా యువత వాడవాడల తిరుగుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతల మధ్య సందడి చేశారు. చిన్నారులు నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సవంగా పాల్గొని పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు గ్రామాలలో బషీరాబాద్ మండల కేంద్రంలో డిజె సౌండ్‌తో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ పెద్దల స్థానిక నాయకులు పర్యవేక్షణ చేపట్టారు. మండల వ్యాప్తంగా హోలీ పండగ శాంతియుతంగా ఉత్సాహ భారితంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, మురళి శ్రీకాంత్ శైలేష్, తుల్జి, భార్గవ్, హార్దిక్, అరవింద్, సతీష్, అభిరామ్, రఘు, చిన్న, సాగర్ చింటూ, యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు
- సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్



**ఉప్పల్ ఫిబ్రవరి 4 ప్రజాజ్యోతి :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆద్వర్యంలో బుధవారం ఉప్పల్ సర్ మౌంట్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల మహేందర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, గురువులు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే బండారి లక్ష్మారెడ్డి ఆద్వర్యంలో ర్యాంకు మీది ఫీజు నాది కాన్సెప్ట్‌తో ఎంబీబీఎస్ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఫీజులు అందించిన ఘనత ఎమ్మెల్యేకు దక్కిందని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, బీఅర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారంలో అదనపు కలెక్టర్ పర్యటన

### ఇందిరమ్మ ఇండ్లు, పాఠశాలలు, అంగన్వాడీలపై దృష్టి – సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై ఆదేశాలు

బుగ్గారం మార్చ్ 4 (ప్రజాజ్యోతి) :
బుగ్గారం మండల కేంద్రంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్ పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ముందుగా గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా వెంటనే పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు.





నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు పోషకాహారం నాణ్యతగా అందించాలన్నారు. అంగన్వాడీల్లో పిల్లలకు అందించే ఆహారం, శుభ్రత, రికార్డుల నిర్వహణపై సూచనలు జారీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు మార్గదర్శనం బుగ్గారం జడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన అదనపు కలెక్టర్, రాబోయే పరీక్షలకు సమగ్రంగా సిద్ధమవ్వాలని, సమయపాలన పాటించాలని సూచించారు. భవిష్యత్తు లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని కృషి చేస్తే మంచి అవకాశాలు సాధ్యమవుతాయని ప్రేరణాత్మకంగా మాట్లాడారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష బుగ్గారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. పన్నుల వసూళ్లు 100 శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.గ్రామాభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారంపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమంత్, ఎంపీఓ వాసవి, ఎంఈఓ వెంకటేశ్వర్లు,బుగ్గారం సర్పంచ్ శ్రీమతి నక్క రాజవ్వ, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అక్బర్,తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కోయంబత్తూర్ ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ కు యువకుల ఎంపిక

చొప్పదండి, మార్చి 4 (ప్రజాజ్యోతి):
కోయంబత్తూర్ లో జరిగే ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ కు చొప్పదండి పట్టణం లోని నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చల్లా అనూష్, జాగిరి రాజేందర్ ఎంపికైనట్లు డివైఓ రాంబాబు





తెలిపారు. జిల్లా నుంచి అనూష్ , రాజేందర్ మాత్రమే ఎంపికైనట్లు తెలిపారు. మై భారత్ మేరా యువభారత్, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం ఈ అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. కోయంబత్తూరు లో ఈ నెల 9 నుంచి 13 వరకు జరిగే కార్యక్రమంలో పాల్గొని మన ప్రాంత ప్రతిభను చాటనున్నారు.

# గూడెం గ్రామంలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ముస్తాబాద్, మార్చ్ 4 ( ప్రజా జ్యోతి ):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని శ్రీ అందాల్ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో ఏడవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ కమిటీ శాశ్వత గౌరవ అధ్యక్షులు శ్రీ చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు, చైర్మన్ గంభీరావుపేట రాజమణి, బాలమల్లు ఆలయ కమిటీ పాలకవర్గం మరియు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. మూడవ రోజు స్వామివారికి అష్టోత్తర శతకలాభిషేకం (108), నిత్య సుదర్శన వాహనం, అభిషేకం, హోమం, పూర్ణాహుతి, బలిహరణం, తీర్థప్రసాదం వంటి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు



పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆలయ పండితులు మాట్లాడుతూ, లోకనాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం రేపు గురువారం నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీ అందాల్ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాలు, మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత దాతలు సరిత రమాపతిరావు, బైరనేని వెంకటేశ్వరరావు, శ్రుతి, ఆలయ కమిటీ చైర్మన్ బాలమల్లు, విద్యాసాగర్ రావు, మాజీ ఎంపీటీసీలు చిట్నేని శ్రీనివాసరావు, ఎల్లా గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టిని అంజన్ రావు, బొంపల్లి సురేందర్రావు, బొప్ప శంకర్, గిరి, తిరుపతి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
"అందాల్ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు భక్తుల సహకారంతో వైభవంగా జరుగుతున్నాయి. రేపు నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి దివ్య ఆశీర్వాదాలు పొందాలని కోరుతున్నాము."

# వైభవంగా వేణుగోపాల స్వామి రథోత్సవం,

### వేణుగోపాలుని నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం, ప్రత్యేక పూజలు చేసిన మంత్రి అడ్లూరి,రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి,

ఎండపల్లి,మార్చి 04, ప్రజా జ్యోతి,
శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి వేణుగోపాలస్వామి,రథోత్సవం కనుల పండుగగా ముందుకు సాగింది.ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి వేణుగోపాలస్వామి రథోత్సవం వైభవంగా కనుల పండుగగా ముందుకు సాగింది.రథోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి





వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు స్వామివారి సన్నిధిలో వేద మంత్రోచ్చారణ మధ్య తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,శ్రీ వేణుగోపాల స్వామినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, రథోత్సవ కార్యక్రమానికి (బ్రహ్మోత్సవాలు )జాతర మహోత్సవానికి,ఆలయ కమిటీ చైర్మన్ బిసగోని సత్యం గౌడ్ సభ్యులు, గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేశారు,రథోత్సవ కార్యక్రమంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా స్వామివారు కొలువుతీరిన రథాన్ని లాగడానికి పోటీపడ్డారు.రథోత్సవ కార్యక్రమం సందర్భంగా ప్రతి ఏటా ఉదయాన్నే గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,ఆలయ కమిటీ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్, ప్రముఖులు ఎడ్లబండ్ల పోటీలను ప్రారంభించారు,ఈ పోటీలకు పలు ప్రాంతాల నుండి నుండి 27 ఎడ్ల బండ్లు పోటీలో ఆసక్తిగా పాల్గొనడం విశేషం, విజేతలుగా జగదేవ్ పేట, వేనుగుమట్ల బండ్ల సమాన సమయానికి రాగా, మొదటి రెండవ బహుమతులు సమానంగా తో మొదటి రెండవ బహుమతులగా నిలవడం,, మూడవ విజేతగా అగ్గిమల్ల గ్రామానికి చెందిన వారి ఎడ్ల బండి నిలవడం జరిగింది,సాయంత్రం కాలానికి ఎడ్లబండ్ల పోటీల విజేతలకు దాతలు ప్రముఖులచే,బహుమతులు ప్రధానం చేయడం జరిగింది,మొదటి బహుమతి దాత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చేతుల మీదుగా విజేత కు 20,000 బహుమతి , రెండవ బహుమతి దాత చాట్ల మల్లేశం చేతుల మీదుగా విజేత,కు 15000 మూడవ బహుమతి దాతలు కీర్తిశేషులు దావుల లింగయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా విజేత కు 10,000 బహుమతిని అందించడం జరుగుతుంది,రథోత్సవానికి తిలకించేందుకు సమీప ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆ ప్రాంతం కిటకిటలాడింది.శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వచ్చే భక్తులకు స్వర్గీయ సాన గోపయ్య,లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు,సాన భాగ్యలక్ష్మి,యాది రెడ్డి(సిని నిర్మాత దర్శకులు, న్యాయవాది)వారి స్వగృహం నందు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు,అలాగే గుల్లకోట గ్రామ గౌడ సంఘం ప్రెసిడెంట్ గా 30 సంవత్సరాల పాటు విశిష్ఠ సేవలందించి ప్రెసిడెంట్ మల్లేశం గా పేరు గడించి, తుది శ్వాస వరకు నిస్వార్థంగా ప్రజా జీవితంలో సేవలందించిన కీర్తి శేషులు పొన్నం మల్లేశం గౌడ్ జ్ఞాపకార్థం వారి
కుమారుడు పొన్నం సత్యనారాయణ సర్కిల్ ఇన్స్పెక్టర్ భీంగల్ వారి మిత్రబృందం చే భక్తులకు మజ్జిగ మరియు మంచి నీటి పంపిణీ చేయడం జరిగింది, కాగా భక్తులకు మజ్జిగ మంచినీరు అందించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు ఆలయ కమిటీ చైర్మన్, బిసగోని సత్యం గౌడ్,గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,ఉప సర్పంచ్ అరిగెల జయవ్వ రవి,గ్రామ ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు జల్లెల్ల కనకయ్య ఆలయ కమిటీ సభ్యులు,పంచాయతీ పాలక వర్గం సభ్యులు,వివిధ పార్టీల నాయకులు,యువజన సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ల సదస్సులో సీఎం ఎ. రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

### 99 రోజుల కార్యక్రమాల సమర్థ అమలు – సాంకేతికతతో పారదర్శకతకు ప్రాధాన్యం

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 4 (ప్రజా జ్యోతి):
రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు లక్ష్యంగా నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.
గ్రామం నుంచి నగరం వరకు పాలనలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని, సాంకేతికతను సమర్థంగా వినియోగించి అర్హులకే లబ్ధి చేకూరేలా చూడాలని స్పష్టం చేశారు.
ప్రజాప్రతినిధులకు శిక్షణ తప్పనిసరి
99 రోజుల కార్యక్రమాల అమలులో వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ వార్డు





సభ్యులు, చైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లను భాగస్వాములుగా చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో వారికి ఒక రోజు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైన ముద్రిత సమాచారాన్ని అందజేయాలని పేర్కొన్నారు.
సోలార్ విద్యుత్‌కు ప్రోత్సాహం
వ్యవసాయ పంప్‌సెట్ల స్థానంలో సోలార్ పంప్‌సెట్ల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఇళ్లపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి గ్రిడ్‌కు అనుసంధానం ద్వారా ఆదాయం పొందే విధానాన్ని గ్రామాల వారీగా వివరించాలని విద్యుత్ శాఖకు ఆదేశించారు.
సంక్షేమ పథకాల లబ్ధి వివరాలు వెల్లడి
గ్రామ, వార్డు సభల్లో కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్ లబ్ధిదారుల వివరాలను ప్రకటించాలని సూచించారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు కలిగిన లబ్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు.
ప్రభుత్వ వైద్య సేవల సద్వినియోగం
రాష్ట్రంలోని 35 ప్రభుత్వ మెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు కేసులను ప్రభుత్వ మెడికల్ కళాశాలలకే రిఫర్ చేయాలని పేర్కొన్నారు. ఆధునిక పరికరాలు, నిపుణుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.
ఫేషియల్ రికగ్నిషన్‌తో పారదర్శకత
ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ముఖ గుర్తింపు విధానాన్ని అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఆసరా పింఛన్లలో ఇప్పటికే మూడు లక్షల అనర్హులను తొలగించినట్లు తెలిపారు. సాంకేతికత వినియోగంతో అవకతవకలు నివారించవచ్చన్నారు.
రవాణా శాఖకు మార్గదర్శకాలు
రవాణా శాఖ డేటా ఆన్‌లైన్ పూర్తి చేయాలని, పాఠశాల బస్సులు, సరకు వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. రహదారుల గుంతలు, ప్రమాద స్థలాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ ప్రకటించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఓఆర్ఆర్ పరిసరాల్లో చెత్త డంపింగ్‌పై చర్యలు
ఓఆర్ఆర్, సర్వీస్ రోడ్ల వెంట చెత్త, నిర్మాణ వ్యర్థాలు పారబోయే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, జరిమానాలు విధించాలని పేర్కొన్నారు. సంబంధిత ఏజెన్సీలను బాధ్యులను చేయాలన్నారు.
విద్య, సంక్షేమ రంగాలపై దృష్టి
మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు బిల్లులు సమయానికి చెల్లించి పిల్లలకు పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. నగరాల్లో వర్కింగ్ ఉమెన్స్, బాలుర, బాలికల హాస్టళ్ల వివరాలు నమోదు చేసి పర్యవేక్షణ బలోపేతం చేయాలన్నారు. విద్యాసంస్థల్లో గంజాయి, డ్రగ్స్, ఈ–సిగరెట్ల వినియోగంపై యాజమాన్యాలనే బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో సైకాలజిస్టు ఉండేలా చూడాలని ఆదేశించారు.
వ్యవసాయ రంగంలో సమన్వయం
భూసార పరీక్షలు నిర్వహించి పంటల అనుకూలతపై రైతులకు సమాచారం అందించాలని సూచించారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల సాగు, పంట మార్పిడి, వైవిధ్యంపై అవగాహన కల్పించాలని చెప్పారు. యూరియా యాప్‌లో సమస్యలను సరిదిద్దాలని, నానో యూరియా వినియోగాన్ని క్షేత్రస్థాయిలో ప్రదర్శించాలని ఆదేశించారు. వ్యవసాయ, పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో పనిచేయాలని, పంటల వైవిధ్యంపై కలెక్టర్లు నివేదికలు సమర్పించాలని పేర్కొన్నారు.
రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం, పారదర్శకత అనే మూడు లక్ష్యాలతో ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# ఎమ్మార్వోకు బీజేపీ వినతి – రైతుబంధు విడుదల, సాగునీటి సమస్యల పరిష్కారం కోరుతూ మెమోరాండం

ముస్తాబాద్, మార్చి 4 ( ప్రజా జ్యోతి ):
భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో స్థానిక ముస్తాబాద్ తహసీల్దార్ (ఎమ్మార్వో) కి మెమోరాండం సమర్పించారు. గత రెండు సీజన్లుగా రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు నిధులను విడుదల చేయకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకుని రెండు పంటలకు ఇవ్వాల్సిన రైతు భరోసా మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.
అలాగే ముస్తాబాద్ మండలానికి మల్లన్న సాగర్ 12 ప్యాకేజ్ కెనాల్ ద్వారా నీటిని సమృద్ధిగా అందించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న కెనాల్ మరమ్మత్తులను తక్షణమే చేపట్టాలని కోరారు. రాబోయే మండుటెండల్లో రైతులకు ఆ కెనాల్ ద్వారా సాగునీరు అందేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
అదేవిధంగా ముస్తాబాద్ లింగంకుంట ద్వారా తాగు నీరు మరియు సాగు నీరు అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని



అధికారులను కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మెరుగు అంజాగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, ఆవునూర్ సర్పంచ్ నక్కదాసరి రవీందర్, ఉపసర్పంచ్ దగ్గు భవిత–నవీన్, శక్తి కేంద్ర ఇంచార్జులు మెంగని మహేందర్, వరి వెంకటేష్, కటకం మహేష్, మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కాసోడి రమేష్, చిట్టినేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్, చిగురు వెంకన్న, రవి, సర్దాని, పొన్నాల సత్యం రెడ్డి, నందం, కనకయ్య, తిరుపతి, పెద్దూరి శ్రావణ్, నర్ర ప్రశాంత్, గుడికందుల మహేందర్ రెడ్డి, గూడ బాల్ రెడ్డి, ఆకాష్, గూడ మహేందర్, వెంకటేష్, సోషల్ మీడియా కో–కన్వీనర్ ధన్యోకుమార్ తదితర బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో ఈసీసీఈ డే వేడుకలు

కథలాపూర్, మార్చి 4(ప్రజజ్యోతి):
మండలంలోని సిరికొండ అంగన్వాడి కేంద్రంలో ఈసీసీఈ డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో బుధవారం చిన్నారులతో పాటలు, నృత్యాలు, కథల చెప్పడం వంటి



కార్యక్రమాలు చేపట్టి, ప్రాథమిక విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ముదాం రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల మానసిక, శారీరక అభివృద్ధికి ఈసీసీఈ కీలకమని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను నిరంతరం అంగన్వాడీకి పంపించి, వారి భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల, ఎం.ఎల్.హెచ్.పి మమత, ఆశ రత్న, అంగన్వాడి టీచర్లు ప్రతిభ, సునంద, సోమలత, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డిడిఎన్ రాష్ట్ర కన్వీనర్ కు ఘనసన్మానం చేసిన పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి,

ఎండపల్లి, మార్చి 04,ప్రజా జ్యోతి,
డిడిఎన్ అర్చక సంఘం నూతన రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన నాగరాజు మహేంద్ర చారికి ఉమ్మడి వెల్గటూర్ మండలాల ధూప దీప నైవేద్య అర్చకుల మండల అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు,ఈ సందర్భంగా మహేంద్ర చారి



మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అర్చక గుర్తింపు కార్డులు అతి త్వరలో అందరి సహాయ సహకారంతో రాష్ట్ర దేవాలయ శాఖ సంబంధిత అధికారుల ద్వారా అందరికీ గుర్తింపు కార్డు అందే విధంగా అతి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో పలువురు డిడిఎన్ అర్చకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ అభియాన్‌పై వ్యాస రచన పోటీలు

కథలాపూర్, మార్చి 4(ప్రజాజ్యోతి):
స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం ఉద్దేశించి మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో వ్యాస రచన పోటీలు



నిర్వహించారు. విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఈ పోటీలను ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు మార్గం అనిత తెలిపారు. పరిశుభ్రమైన పాఠశాల, పరిశుభ్రమైన గ్రామం కోసం అందరూ కలిసి కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు అనిత పిలుపునిచ్చారు. పోటీల్లో విద్యార్థులు పాల్గొని స్వచ్ఛత ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కోరుట్ల ఏరియా వైద్యుడు డా. వినోద్ కుమార్ చేతులమీదుగా విజేతలకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ గుడికి మైక్ సెట్ విరాళం

సుల్తానాబాద్ మార్చి 4 (ప్రజా జ్యోతి)
ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడికి మైక్ సెట్‌ను ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల గుళ్లకు ఇప్పటివరకు 116



మైక్ సెట్లు అందజేసినట్లు తెలిపారు. గుడి కమిటీ అభ్యర్థన మేరకు వెంటనే స్పందించి మైక్ సెట్ అందించడం ఆనందంగా ఉందన్నారు. మైక్ సెట్ అందజేసినందుకు గుడి కమిటీ సభ్యులు డాక్టర్ సదయ్య గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర బాణయ్య గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, మూల హరీష్ గౌడ్, బుర్ర రమేష్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, వెగోళం మల్లికార్జున్ గౌడ్, బాలసాని రమేష్ గౌడ్, పడాల శంకర్ గౌడ్, మారేడుగొండ సదయ్య గౌడ్, పడాల మల్లేశం గౌడ్, మూల మొండయ్య గౌడ్, బుర్ర లచ్చన్న గౌడ్, గర్వంద సతీష్ గౌడ్, పొన్నం సంపత్ గౌడ్, శేఖర్ గౌడ్, పరశురాములు గౌడ్, బుర్ర సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో హోలీ వేడుకలు







**ఇల్లందు, మార్చి 4, ప్రజాజ్యోతి:** హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని బాలాజీ రామ్ మందిర్ రాజస్థానీ అధ్యక్షుడు సునీల్ తోత్ల, కార్యదర్శి నారాయణ దాస్ లాహోటి ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు ఘనంగా జరిపారు. ఉదయం నుంచి రంగులు జల్లుకొని ఆనందంగా గడిపి, స్థానిక బాలాజీ రామ్ మందిర్ నుంచి వెంకటేశ్వర స్వామి, పద్మావతి దేవి, శ్రీరాముడు, సీతదేవి, లక్ష్మణుడు విగ్రహాలతో ఆమ్ బజార్, నెహ్రూ చౌక్, గాంధీ చౌక్ మీదుగా ఊరేగింపు నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా డిజె పాటలకు ప్రతి ఒక్కరూ డాన్సులు వేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ సంతోషంగా హోలీ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ రామ్ మందిర్ రాజస్థానీ సభ్యులు పాల్గొన్నారు.

### భద్రాచలం శ్రీ సీతారాముల
# కళ్యాణానికి అన్నపురెడ్డిపల్లి నుంచి గోటి తలంబ్రాలు



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 4, ప్రజా జ్యోతి:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం సందర్భంగా సమర్పించేందుకు గోటి పవిత్ర తలంబ్రాలను అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని రామాలయం నుండి బుధవారం భక్తి శ్రద్ధలతో భద్రాచలానికి తీసుకువెళ్లారు. మండల కేంద్రంలో గల శ్రీ రామాలయం కమిటీ తరఫున మండలంలోని భక్తుల సహకారంతో ఈ పవిత్ర తలంబ్రాలను సిద్ధం చేశారు. బుధవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గోటి తలంబ్రాలను భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి సమర్పించేందుకు భక్తులు భద్రాచలానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మండలంలోని భక్తులు పాల్గొని భక్తి భావంతో తలంబ్రాలను తీసుకువెళ్లారు. భద్రాచలం శ్రీ సీతారాముల వారి దివ్య కళ్యాణ మహోత్సవం విజయవంతంగా జరగాలని భక్తులు ప్రార్థించారు.

# గోటితలంబ్రాలతో రామయ్య సన్నిధికి పాదయాత్ర



**బూర్గంపహాడ్, మార్చి 4 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని సారపాక శ్రీదాసాంజనేయస్వామి ఆలయ సేవాసమితి, శ్రీలక్ష్మీగణపతి ఆలయ సేవాసమితి భక్త బృందాల ఆధ్వర్యంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని గత నెల రోజులుగా ఎంతో పవిత్రతో భక్తులు వలిచిన గోటితలంబ్రాలతో బుధవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి సమర్పించేందుకు పాదయాత్ర నిర్వహించారు. రామయ్య కల్యాణ సమయం దగ్గరపడుతుండటంతో వలిచిన గోటితలంబ్రాలకు ఇక్కడ ఆయా ఆలయాల్లో పూజలు నిర్వహించి వాటిని భక్తులు తలపై పెట్టుకుని ఎంతో భక్తితో భద్రాచలం రామయ్య చెంతకు పాదయాత్రగా పయనమయ్యారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో సనాతన హిందూ ధర్మ గోసేవ ప్రచారకులు టి.గోవిందరెడ్డి, సేవాసమితుల భక్తబృందం మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### యువ సేవా సమితి సేవలు
# సమాజానికి ఆదర్శం: డాక్టర్ మట్టా

– 1500 మందికి పరీక్ష ప్యాడ్లు పంపిణీ – హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్



**సత్తుపల్లి మార్చి04(ప్రజా జ్యోతి)** యువసేవ సమితి సేవలు సమాజానికి ఆదర్శనీయమని,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ అన్నారు. బుధవారం యువ సేవా సమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు 10వ తరగతి విద్యార్థులకు,1500 మందికి 1500 పరీక్ష ప్యాడ్ లను వారి చేతుల మీదుగా యుపిఎస్ రోడ్ లో గల పాఠశాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా సమితి తరఫున ఇలాంటి చక్కటి కార్యక్రమాలు చేయడం వలన విద్యార్థులకు దోహదచేసినవారు అవుతారని, నిరుపేదలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని, ఆయనను కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉండి, ఇంకా మంచి కార్యక్రమాలు చేయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, బొంతు వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# అంబురాన్నింటిన హోలీ సంబురాలు



**నేలకొండపల్లి, మార్చి 4 ప్రజా జ్యోతి:** మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పంచాయతీ వార్డు సభ్యులు రాయపూడి రోహిత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజస్థాన్ కు చెందిన యువత ఆటా, పాటలతో సందడి చేశారు. రంగులు చల్లుకుంటూ కేరింతలో ఉత్సహాం నడుమ వేడుకలు నిర్వహించారు. మంగాపురం, పైనంపల్లి, అజయ్ తండా , రాజేశ్వరపురం, బోదులబండ తదితర గ్రామాలలో యువత, మహిళలు, చిన్నారులు హోలీ వేడుకలు ఉత్సాభరితంగా నిర్వహించారు. యువత బైక్ విన్యాసాలు చేశారు. రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు లు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



# అన్నపురెడ్డిపల్లిలో చెత్త సేకరణ ట్రాక్టర్‌కు సౌండ్ సిస్టం లేదు

– పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

– నెలరోజులుగా రిపేర్ పేరుతో ఆలస్యం – సమాచారం లేక చెత్త ఇవ్వలేకపోతున్న గ్రామ ప్రజలు



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 4,ప్రజా జ్యోతి:** గ్రామాలలో పరిశుభ్రత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెత్త సేకరణ కార్యక్రమం అన్నపురెడ్డిపల్లి గ్రామంలో సరైన విధంగా అమలవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం గ్రామపంచాయతీ ట్రాక్టర్ గ్రామమంతా తిరిగి తడి, పొడి చెత్తను సేకరించే కార్యక్రమం నిర్వహిస్తుండగా, ట్రాక్టర్‌కు అమర్చిన సౌండ్ సిస్టం పనిచేయకపోవడంతో ప్రజలకు సమాచారం తెలియక ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. గతంలో ట్రాక్టర్ గ్రామంలో తిరుగుతున్నప్పుడు సౌండ్ సిస్టం ద్వారా "తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వండి" అని ప్రకటించడంతో గ్రామస్తులు ముందుగానే చెత్తను తీసుకొచ్చి ఇవ్వగలిగేవారని తెలిపారు. అయితే ప్రస్తుతం సౌండ్ సిస్టం పనిచేయకపోవడంతో ట్రాక్టర్ ఎప్పుడు వస్తుందో ప్రజలకు తెలియడం లేదని గ్రామస్తులు అంటున్నారు.ఇటీవల అన్నపురెడ్డిపల్లి మెయిన్ సెంటర్ రోడ్డులో రోడ్డు నిర్మాణ పనులు, సెంట్రల్ లైటింగ్ పనులు జరుగుతుండటంతో వాహనాల హార్న్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితిలో ట్రాక్టర్ హార్న్ వినిపించినా అది చెత్త సేకరణ ట్రాక్టర్‌దేనా లేదా ఇతర వాహనమో ప్రజలకు తెలియకపోవడంతో ట్రాక్టర్ వచ్చి వెళ్లిపోయినా చెత్త ఇవ్వలేకపోతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై ఒక నెల క్రితం గ్రామపంచాయతీ కార్యదర్శిని ప్రజా జ్యోతి ప్రతినిధి ప్రశ్నించగా "కొంచెం రిపేర్ ఉంది, రెండు రోజుల్లో సరిచేస్తాం" అని చెప్పారని తెలిపారు. అయితే ఇప్పటివరకు సౌండ్ సిస్టం మరమ్మతు చేయకపోవడంతో గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మార్చి 3న ట్రాక్టర్ డ్రైవర్‌ను అడిగితే "డెక్ ఇంకా బాగుపడలేదు, మాకు కార్యదర్శి ఎలాంటి సౌండ్ సిస్టం ఏర్పాటు చేయలేదు" అని తెలిపినట్లు సమాచారం.ఈ సమస్య పూర్తిగా పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్లనే కొనసాగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే స్పందించి సౌండ్ సిస్టంను మరమ్మతు చేయించి చెత్త సేకరణ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# చిన్నక్క ఆశయ సాధనకు ఉద్యమిద్దాం

– మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి



**చర్ల, మార్చి 04:(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో బుధవారం మాజీ వైస్ ఎంపిపి, సిపిఎం మండల కమిటీ సభ్యురాలు అమరజీవి కుంజ చిన్నక్క ఆశయాల సాధనకు ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కుంజ చిన్నక్క ఆరవ వర్ధంతి ఆర్ కొత్తగూడెం సెంటర్లో కారం నరేష్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కుంజ చిన్నక్క స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు,అనంతరం ఆయన మాట్లాడుతూ కుంజ చిన్నక్క సిపిఎం పార్టీ నిర్వహించిన అనేక ప్రజా పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు, పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారని అన్నారు, ఆర్ కొత్తగూడెం ఎంపీటీసీ గా గెలుపొంది చర్ల మండల ఉపాధ్యక్షురాలుగా ఆదర్శవంతంగా నీతి నిజాయితీగా ప్రజా సేవ చేసిన గొప్ప నాయకురాలని ఆయన కొనియాడారు, చిన్ననాటి నుంచి చిన్నక్కకు సిపిఎం పార్టీ పట్ల అమితమైన ప్రేమ, గౌరవం ఉండేదని అన్నారు ,డబ్బుకు, పదవులకు లొంగని క్రమశిక్షణ కలిగిన నాయకురాలని అన్నారు, అనారోగ్యంతో ఆమెను కోల్పోవడం పార్టీకి, కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు,ఆమె మరణించినా చిన్నక్క ఆశయాలు అజరామరమని ఆమె చూపిన మార్గంలో ఉద్యమాలు నిర్వహిండమే చిన్నక్కకిచ్చే ఘన నివాళి అని అన్నారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామ,గ్రామాన ఆందోళనలు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు,రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలందరికీ వ్యతిరేకంగా కొత్త చట్టాలను తీసుకువచ్చిందన్నారు అని కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని, నూతన విద్యుత్ చట్టాన్ని తీసుకువచ్చి ప్రజలపై భారాలు మోపుతుందన్నారు అని అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఏకపక్షంగా రద్దు చేసి కొత్తగా వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ (వీబీ జీ రామ్ జ) తీసుకు వచ్చిందని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కొత్త చట్టాలను కార్పోరేట్ల ప్రయోజనం కోసం తీసుకు వచ్చిందని విమర్శించారు.బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని కేంద్ర కమిటీ పిలునిచ్చిందని, కార్యకర్తలంతా గ్రామాల్లో పర్యటించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా కనీస మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు,మండల కమిటీ సభ్యులు కారం నరేష్, దొడ్డి హరినాగవర్మ,పొడుపుగంటి సమ్మక్క,బి.నవీన్,బందెల చంటి, వరలక్ష్మి,షారోని, అఖిల్, శ్వేత,కుంజ వెంకటేశ్వర్లు, మూర్తి, శ్యామల వెంకటేశ్వర్లు,కట్టం స్పందన తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

– ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేత – బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు




**చర్ల, మార్చ్ 04:(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో బుధవారం బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి తాసీల్దార్ ఆఫీసు వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేసి అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావు కి సమస్యలపై వినతిపత్రం అందజేసారు .ఈ సందర్భగా తాసీల్దార్ మీ సమస్యల వినతిపత్రం కలెక్టర్ కి పంపిస్తాను అని అన్నారు . బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వేలమంది రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ బెనిఫిట్స రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని 30 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగంలో ప్రజా సేవ చేసి వచ్చిన జీవితంతో కుటుంబాని నడుపుకుంటు కొంత ప్రభుత్వం దగ్గర దాచుకుంటూ నాయ్యం పరంగా ప్రభుత్వాం ద్వారా వచ్చే బెనిఫిట్స కోసం ఆశగా ఎదురు చూస్తారు అని కానీ వారి ఆశ నిరాశ అయింది అని పెన్షన్ బెనిఫిట్స రాక రాష్ట్రం మానసిక ఒత్తిడికి గుండె పోటు త ఆత్మహత్యలు చేసుకున్నారు అని ఇప్పుడి 72 మంది చనిపోయారు ఎలక్షన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం పిఆర్సి ఇస్తాము డిఏ లు ఇస్తామని మాయ మాటలకు ఉ ద్యోగులు కాంగ్రెస్ పార్టీని గెలిపించారు అని గెలిచిన తర్వాత హామీలు మర్చిపోయారు అని ఇప్పుటికైన రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స వెంటనే ఇవ్వాలని వారి చావుల ఆపాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు డి సర్వేశ్వరరావు పి నరసింహరావు బి వి ఎస్ ఎల్ నరసింహరావు, వి నాగభూషణం, ఆడెపు ముత్యాలరావు, ఏ నాగేశ్వరరావు, జి ఎస్ రాజకుమార్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అజీజ్ కాకి అనిల్ పంజా రాజు గోరింట్ల వెంకటేశ్వరావు యూత్ నాయకులు బొజ్జ సాయిప్రణీత్ గాధం శెట్టి కిషోర్ కుమార్ పాసిగంటి సంతోష్ సి హెచ్ వంశీ మహిళ నాయకురాలు బేతం చర్ల నర్సవేణి అంకాల శ్రీనివాసరావు అనేకమంది రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా: మట్టా దయానంద్

– డబల్ బెడ్ రూమ్ రక్షణ ఫెన్సింగ్ ప్రారంభించిన మట్టా




**కల్లూరు మార్చి 04: ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో ఇచ్చిన మాట ప్రకారం కల్లూరు మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అన్నారు. పట్టణంలో చౌదరి భోజనం హోటల్ అధినేత చల్ల గుండ్ల వెంకటేశ్వరరావు (చౌదరి బాబు) సొంత నిధులతో నిరుపేదలు నివాసముంటున్న డబల్ బెడ్ రూమ్ సముదాయానికి నాగార్జునసాగర్ కెనాల్ మధ్య ప్రమాదాలు నివారణకు ఏర్పాటు చేసిన రక్షణ ఫెన్సింగ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మట్టా మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ అభివృద్ధికి సి సి రోడ్ల నిర్మాణం, మురుగునీటి కాలువలు ఏర్పాటు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. కల్లూరు మున్సిపల్ 20 వార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి అత్యవసర సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేయాలని చైర్మన్ కు సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అని పేర్కొన్నారు. కాలుష్యం నివారణకు ప్రతి మహిళ ఇంటికో మొక్కను నాటాలని డబల్ బెడ్ రూమ్ వాసులను కోరారు. ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన చౌదరి బాబుకు డబల్ బెడ్ రూమ్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, ఏ ఎం సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, కౌన్సిలర్లు పెద్ద బోయిన నరసింహారావు, ఉబ్బన రాంబాబు, బీరవల్లి మాధవ్ గుండ్ల పుల్లారావు, మహిళ కౌన్సిలర్లు భూక్య రాంబాయి, దాసరి సుధారాణి, ఖమ్మం పాటి రాధా, కిష్టం శెట్టి లక్ష్మీ, జిల్లెల్ల స్వాతి, సీనియర్ కాంగ్రెస్ శ్రేణులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, దామాల రాజు, వేము దినకర్, మేకల రవి డబల్ బెడ్ రూమ్ అధ్యక్షులు ముత్తమాల రాందాస్, కార్యదర్శి లచ్చి రాం, ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ రెండో విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నగరంలోని ఎంటీఆర్ సర్కిల్ హైవే లో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.



## మట్టి దందాలో కొందరు విలేకరులు

### మట్టి మాఫియాతో కుమ్మక్కైన వైనం

శాయంపేట మార్చి 4 ప్రజా జ్యోతి : మండలంలోని మైలారం గ్రామ శివారులో ఉన్న కోస్టల్ ప్రాంతం నుండి మట్టిని 18 మంది రైతులు యదేచ్ఛగా అమ్ముకుంటున్నారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న కొంతమంది విలేకరులు అక్కడికి వెళ్లి రైతులను బెదిరించి మాకు మండలంలో ఉన్న విలేకరు



లకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో రైతులు 31 వే రూలను వారికి ముట్ట చెప్పారు. ఇంతటితో ఆగకుండా రెండు రోజుల తర్వాత మళ్లీ మండలంలోని అధికారుల కు కూడా డబ్బులు ఇవ్వాలని లేకుంటే మీయొక్క ట్రాక్టర్లు ను జెసిపిని సీజ్ చేస్తారని రైతులను బెదిరింపులకు గురిచేసి మరో 30 వేల రూపాయలను కూడా దండుకున్నట్టు సమాచారం, ఈ విషయం మండలం వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడంతో డబ్బులు దండుకున్న విలేకరులు మిగతా విలేకరులపై చిందులు తొక్కుతున్నారు. మండలంలో కొందరు విలేకరులు బ్లాక్మెయిల్ దందాలకు పాల్పడి ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు కన్నెత్తి చూడకుండా విచారణ చేయకపోవడం గమనార్హం,

## హర్మూజ్ జలసంధిలో సడలింపులు

### చైనా చమురు నౌకలకు ఇరాన్ అనుమతి

టెహ్రాన్,మార్చి4(ప్రజాజ్యోతి): ఇజ్రాయెల్, అమెరికా దాడులతో ఇరాన్ లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పైన, పొరుగుదేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైన దాడులు చేస్తున్నది. ఈ దాడులు, ప్రతి దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్నాయి. ఈ క్రమంలో ఇరాన్.. ఇందన సరఫరాలో ప్రపంచ జీవనాడి అయిన హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. ఆ జలసంధి గుండా వెళ్లేందుకు ప్రయత్నించే చమురు నౌకలను పేల్చివేస్తామని హెచ్చరికలు కూడా చేసింది. కొన్ని నౌకలపై దాడులు కూడా చేసింది. దాంతో హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణ అనుమతి కోసం భారీ సంఖ్యలో చమురు నౌకలు వేచి ఉన్నాయి. ఈ క్రమంలో చైనా చమురు నౌకలకు మాత్రం జలసంధి గుండా వెళ్లేందుకు ఇరాన్ అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. మధ్యప్రాచ్యంలో యుద్ధం మొదలైనప్పటి నుంచి చైనా.. ఇరాన్‌పట్ల సానుభూతి చూపుతుండటంతో అందుకు ప్రతిఫలంగా ఇరాన్ చైనా నౌకలకు అనుమతి ఇచ్చిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కాగా ప్రపంచ దేశాల నడుమ చమురు సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకం. ఈ జలసంధి పర్షియన్ గల్ఫ్ తీరాలను ఓపెన్ సముద్రంతో కలిపే కీలక చోక్ పాయింట్. ఈ జలసంధిని మూసివేయడం వల్ల గ్లోబల్ సప్లయ్ చైన్‌కు విఘాతం కలుగుతుంది.

## వ్యవసాయ పొలంలో జింక ప్రత్యక్షం

సిద్దిపేట,మార్చి4(ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట శివారులోని ఓ



వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం సాయంత్రం జింక ప్రత్యక్షమైంది. అడవి నుంచి తప్పిపోయి వచ్చిన ఈ జింక, పెట్రోల్ బంకు వెనుక ఉన్న వరి పొలంలోని బురద మడిలో దిగబడిపోయింది. గమనించిన రైతులు వెంటనే అటవీశాఖాధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఫారెస్టు అధికారులు జింకను సురక్షితంగా బయటకు తీసి, సమీపంలోని అడవిలో విడిచిపెట్టారు.

## కేంద్రం జాబితాలో లేని 40 బీసీ కులాలు

### జనగణనలో వారిని కూడా చేర్చేలా చూడాలి
### సీఎస్‌ను కోరిన తెలంగాణ బీసీ కమిషన్

హైదరాబాద్,మార్చి4(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు గృహాల నమోదు జరగనుంది. ఆ తర్వాత జనాభా గణన 2027 ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 28, వరకు జరగనుంది. జనగణనలో కేంద్ర ప్రభుత్వ ఓబీసీ లిస్టులో ఉన్న తెలంగాణలోని 90 కులాల ప్రజలను మాత్రమే ఓబీసీలుగా గణనలోకి తీసుకోవడం జరుగుతోంది. తద్వారా తెలంగాణలో ఉన్న బీసీ కులాల సంఖ్యను తక్కువగా చూపెట్టే ప్రమాదం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 130 కులాలను వెనుకబడిన తరగతుల కులాలుగా గుర్తించడం జరిగింది. కాని కేంద్ర ప్రభుత్వం ఓబీసీ లిస్ట్‌లో కేవలం 90 కులాలను మాత్రమే చేర్చి 40 కులాలను చేర్చడం జరగలేదు. తద్వారా తెలంగాణలో బీసీల సంఖ్య తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది. బీసీ లిస్ట్‌లో లేని 40 కులాలను కూడా ఓబీసీ లిస్ట్‌లో చేర్చాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కమిషన్ తరపున కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కాని ఇప్పటివరకు దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ 40 కులాలను ఓబీసీ లిస్ట్‌లో చేర్చిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో జనగణనను ప్రారంభించాలి. విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రానికి చెందిన 40 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ లిస్ట్‌లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకి ఒక లేఖ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని బిసి కమిషన్ తెలిపింది.

# హోంమంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ భేటీ



మొదటిపేజీ తరువాయి..

తెలంగాణకు సంబంధించి నక్సల్స్ నిర్మూలన జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా సిఎం రేవంత్‌ను, డిజిపి బృందాన్ని అభినందించారు. దేశంలో మావోయిస్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశిరచుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్దాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటులో తెలంగాణ పోలీసులు అత్యంత కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించారని తెలుస్తోంది.

# ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు



మొదటిపేజీ తరువాయి..

ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు.



ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్‌మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థూల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 6,7 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. డ్యామ్ భద్రత విషయంలో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లు నిలిపివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బండ్ దిగువన నీటిని పూర్తిగా వదలకుండా దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు మరియు అండర్‌వాటర్ సర్వేలు చేపట్టి 2,3 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే స్వయంగా ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించిన ఆయన, ఒకే సీజన్‌లో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు, పంటల విరామం రాకుండా చూడాలన్నారు. ఇదే సమయంలో సింగూర్ కాలువ లైనింగ్ పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. మొత్తం 13 కి.మీ.లో 9 కి.మీ. పూర్తయ్యాయి; మిగిలిన 4 కి.మీ.ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత ఆగస్టులో నిల్వలను భద్ర పరిమితులకు కట్టడి చేసి, నియంత్రిత నీటి విడుదలలు ప్రారంభించినప్పుడు ఆనకట్టపై ముప్పు స్థాయి పెరిగిందని, డిసెంబర్ నాటికి దశలవారీగా ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాలెం వాగు గేట్లు,రెగ్యులేటర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాలెంవాగు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలకు గాను అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జూన్ 2 వ తేదీ వరకు భూసేకరణ పూర్తి చేయాలని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది.

సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు. డ్యామ్ సేఫ్టీ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యత అంశం అన్నారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ రూపొందించిన నిబంధనల మేరకు సింగూర్ డ్యాం ను పరిరక్షించాలని మంత్రులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ నిర్మాణ పనులపై టెక్నికల్ కమిటీని నియమించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఆందోల్ నియోజకవర్గం లో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులను శరవేగంగా రూపొందించి ప్రభుత్వానికి అందజేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను మంత్రులు ఆదేశించారు. పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను పనులకు ఉగాదిలోగా శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టాలని మంత్రులు ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టు సుందరీకరణ , పరిరక్షణ పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆందోల్ నియోజకవర్గం లో చిన్న నీటి ప్రాజెక్టులైనా చెరువుల పునరుద్ధరణ పనుల టెండర్లను పూర్తి చేసి ఈ సీజన్లో రైతులకు సాగునీరు అందించాలని ఆదేశించారు.

## కమిషన్ వేసే అధికారం ప్రభుత్వానికి ఉంది

మొదటిపేజీ తరువాయి..

ఎస్‌కే జోషి దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం విచారణ కొనసాగుతోంది. మంగళవారం ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంతోపాటు మేడిగడ్డ కూలిపోవడానికి సంబంధించి బాధ్యులను గుర్తించడానికి జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటులో ఎలాంటి దురుద్దేశాలుగానీ, ముందస్తు ప్రణాళికలుగానీ ఏమీ లేవని ప్రభుత్వం హైకోర్టుకు స్పష్టం చేసింది. మేడిగడ్డ కుంగిపోయిన నేపథ్యంలో ప్రజాప్రయోజనాల్లో భాగంగానే కమిషన్ నియామకం జరిగిందని తెలిపింది. కమిషన్ అఫ్ ఎంక్వరీస్ చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం కమిషన్ వేసే అధికారం ప్రభుత్వానికి ఉందని ఈ అధికారం కింద జీవో నంబర్ 6ను జారీ చేసినట్లు పేర్కొంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏలేరు కమిషన్



ఏర్పాటును సుప్రీం కోర్టు కూడా సమర్థించిందన్నారు. కమిషన్ ఏర్పాటు విధివిధానాల ప్రకారం నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టిందన్నారు. అందువల్ల ప్రజాప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. మేడిగడ్డ కుంగిపోయిన నేపథ్యంలో ఎన్‌డీఎస్‌ఏ పరిశీలించి నివేదిక సమర్పించిందని ఇందులో బ్యారేజీ నిర్మాణంలో సరైన డిజైన్ లేదని నిర్మాణం, నిర్వహణలో లోపాలు, నిర్లక్ష్యం ఉందని నివేదిక ఇచ్చిందని ప్రభుత్వం వాదించింది. కాగ్ నివేదికలతోపాటు ప్రభుత్వ రికార్డుల ఆధారంగానే ప్రజాధనం వృథా, అధికార దుర్వినియోగం జరిగిందని విచారణ నిమిత్తం కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత – చేవెళ్ల పథకాన్ని పునరాకృతితో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పెట్టుబడి గిట్టుబాటు కాదని కాగ్ తన నివేదికల్లో వెల్లడించిందని ఏజీ ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌కు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో చెప్పలేదని ప్రభుత్వమే బడ్జెట్ నుంచి కేటాయించాల్సి వస్తోందని, దీని వల్ల వడ్డీ భారం అధికంగా ప్రభుత్వంపై పడుతోందని వెల్లడించిందన్నారు.సరైన ప్రణాళిక లేకుండా చేపట్టిన పనుల వల్ల దీర్ఘకాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇది ప్రభావం చూపుతుందని కాగ్ ఆందోళన వ్యక్తం చేసిందని ఏజీ అన్నారు. కాళేశ్వరం నిర్మాణం చేపట్టడంతో అదనంగా 5 వేల 643 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం పెరిగిందని, దీనివల్ల ఏటా కోట్ల రూపాయల విద్యుత్తు ఛార్జీలు పెరిగాయని కోర్టుకు తెలిపారు. సీడబ్ల్యూసీ కి సమర్పించిన రూ. 81 వేల 911.01 కోట్ల ప్రాజెక్టు వ్యయం రూ. 1.47 వేల 427 కోట్లకు పెరిగిందని అంటే ఎకరాకు రూ. 8.12 లక్షల పెట్టుబడి పెట్టినట్లయిందని పేర్కొందన్నారు. పెట్టుబడికి తగ్గ ఆదాయం వ్యవసాయం ద్వారా రావడంలేదని ఏజీ సుదర్శన్ రెడ్డి పేర్కొందన్నారు. విద్యుత్తు వినియోగం కూడా ఎక్కువ కావడంతో ఇది రాష్ట్రంపై అదనపు భారం పడుతుందని కాగ్ తెలిపిందన్నారు. వాదనలు పూర్తి కాకపోవడంతో ధర్మాసనం విచారణను నేటికి వాయిదా వేసింది.

## 6లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్

- **అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక**
- **ఈనెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం**
- **టీ డయాగ్నస్టిక్స్ ద్వారా 30రకాల పరీక్షలు**
- **4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు**
- **మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి**
- **ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై సమీక్ష**

హైదరాబాద్,మార్చి4(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి



జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశర చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ఎ÷–లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ÷ళ్లై పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొ÷ల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు.

ఇక ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సాగే మూడో దశలో అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య సన్నద్ధతపై యంత్రాంగం దృష్టి సారించనుంది. టీబీ ముక్త్ భారత్ లక్ష్యంగా టీబీ కేసులను గుర్తించడంతో పాటు.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వడదెబ్బ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. ÷ళి 16 నుంచి జూన్ 12 వరకు నాలుగో దశలో పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించనున్నారు. ముఖ్యంగా జీహెచ్‌ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ పరిధిలోని 145 అర్బన్ పీహెచ్‌సీలను పాలిక్లినిక్స్‌గా అప్‌గ్రేడ్ చేసి, స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలని మంత్రి సూచించారు. బస్తీల్లో మొబైల్ వెహికిల్స్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్యం చేరువ చేయనున్నారు. ఫుడ్ సేఫ్టీ మేళాలు నిర్వహించి ప్రజల్లో కల్తీ ఆహారంపై చైతన్యం తీసుకురావాలని మంత్రి సూచించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967